

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | సోమవారం 27-07-2026 | సంపుటి - 31 | సంచిక - 63 | రూ : 4 | పేజీలు: 8





## చదువులో గుజరాత్ వెనుకంజ

- **దేశానికే మోడల్ రాష్ట్రమంటూ ప్రకటనలు ఒట్టిమాటలేనా!**
- **కనీసం 12వ తరగతి పూర్తి చేయని సగం మంది విద్యార్థులు : ఎస్డీజీ నివేదిక**

గాంధీనగర్ : దేశానికే గుజరాత్ మోడల్ రాష్ట్రమంటూ కేంద్రం గొప్పలు చెబుతుంటే చదువులో ఈ రాష్ట్రం వెనుకంజలో ఉన్నట్టు తాజా నివేదికలు ధ్రువీకరిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (ఎస్డీజీ) పురోగతి నివేదిక, పాఠశాల విద్య, ఉన్నత విద్యలో నమోదు, విద్యార్థుల అభ్యసన ఫలితాలలో గణనీయమైన అంతరాలను ఎత్తి చూపడంతో గుజరాత్ విద్యా రంగం ఇప్పుడు చర్చనీయాంశమైంది. అనేక కీలక విద్యా సూచికలలో గుజరాత్ జాతీయ సగటు కంటే వెనుకబడి ఉందని తరువాయి 2లో

# కొమురవెల్లిలో రైల్వే హాల్ట్ స్టేషన్

### ప్రారంభించిన కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి

- **వచ్చే ఏడాది కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ప్రారంభం**
- **ట్రిపుల్‌ఆర్‌పై త్వరలోనే మోడీ శుభవార్త**
- **హాజరైన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు**

కొమురవెల్లి : తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి మోడీ ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తున్నదని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి తెలిపారు. ఆదివారం కొమురవెల్లి పుణ్యక్షేత్రంలో రైల్వే హాల్ట్ స్టేషన్‌ను కిషన్‌రెడ్డి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఇది ఒక చారిత్రాత్మకమైన ఘట్టమన్నారు. రెండేండ్లలో తరువాయి 2లో



### మన యువశక్తిని చూసి గర్వపడుతున్నా 2లో

# ‘మన్ కీ బాత్’లో ప్రధాని మోదీ



- ‘మన్ కీ బాత్’లో యువత సాధించిన విజయాల ప్రస్తావన
- ‘విక్రమ్-1’ ప్రయోగంతో అంతరిక్ష రంగంలో నవశకం
- సైన్స్ ఒలింపియాడ్స్‌లో స్వర్ణ పతకాలతో సత్తా చాటిన విద్యార్థులు

## 21 ఏళ్లకే ఎమ్మెల్యే, ఎంపీ..

### కేంద్రానికి సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రతిపాదన



2లో



### కార్గిల్ వీరులకు చంద్రబాబు, పవన్ నివాళి

## త్యాగాలను స్మరించుకున్న నేతలు

- **కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా అమరవీరులకు నివాళులు**
- **సైనికుల త్యాగాలు తరతరాలకు స్ఫూర్తిదాయకమన్న చంద్రబాబు**
- **కార్గిల్ విజయం భారత స్ఫూర్తికి ప్రతీక అన్న పవన్ కల్యాణ్**

అమరావతి : కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. దేశ సార్వభౌమత్వాన్ని తరువాయి 2లో

## ఇది ఆరంభమే



- ఈ పోరాటం ఇక్కడితో ఆగిపోదు
- బొద్దింకలు శాంతియుతంగా ఉద్యమించాయి
- అండగా ఉన్న వారందరికీ ధన్యవాదాలు : సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే

2లో

### పరీక్షల సంస్కరణలకు హైపవర్డ్ టాస్క్‌ఫోర్స్..

## నందన్ నీలేకనికి బాధ్యతలు!

- విశ్వసనీయ, పారదర్శక వ్యవస్థ ఏర్పాటు లక్ష్యమని ప్రకటించిన ప్రధాని
- ఈ టాస్క్‌ఫోర్స్ నివేదిక ఆధారంగా భవిష్యత్ చర్యలు ఉంటాయని వెల్లడి
- పేపర్ లీకేజ్ వివాదంతో మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా
- విద్యాశాఖ నూతన మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ప్రహ్లాద్ జోషి



2లో

### కావేరి సెగ.. కర్ణాటకకు

## నిలిచిన తమిళనాడు బస్సులు

- కన్నడ సంఘాల నిరసనల నేపథ్యంలో కర్ణాటకకు బస్సు సర్వీసులు నిలిపివేత
- మేకెదాటు ప్రాజెక్టుపై కొనసాగుతున్న వివాదమే కారణం
- సరిహద్దులో భారీగా పోలీసుల మోహరింపు, భద్రత కట్టుదిట్టం




## సర్ ఫారం తిరిగివ్వకుంటే ఓటు గల్లంతే!



2లో

- ఎన్యూమరేషన్ పత్రాల పూరింపులో ఇక్కట్లు
- కొనసాగుతున్న డిజిటలైజేషన్ ప్రక్రియ
- శాశ్వత వలస, మరణించిన వారి ఓట్ల తొలగింపు
- ఆగస్టు 3లోగా పూర్తి చేసేందుకు ఈసీ కసరత్తు

# సర్ ఫారం తిరిగివ్వకుంటే ఓటు గల్లంతే!

హైదరాబాద్ : ఎన్యూమరేషన్ ఫారాలు పూరించి ఎన్నికల సంఘం నియమించిన బూత్ లెవల్ అధికారులకు (బీఎల్ఓ) తిరిగివ్వకుంటే ఓటు గల్లంతు కానుంది. ఈ క్రమంలో ఎన్నికల సంఘం ఫారాల పూరింపును కొంత సడలించింది. వివరాలు నింపేందుకు ఏవైనా సమస్యలున్నట్లయితే కేవలం మూడో కాలంలో ప్రస్తుత చిరునామా రాసి ఇవ్వాలని సూచిస్తోంది. అసంపూర్తి వివరాలకు సంబంధించి ఎన్నికల సంఘం ఇచ్చే నోటీసుకు నిర్దేశించిన ఏదేని ఐడీ కార్డుతో బదులివ్వడం ద్వారా ఓటు హక్కును ఇక్కడే ఉంచుకునే అవకాశం ఉంటుంది. వివరాలను నింపలేక ఎన్యూమరేషన్ ఫారాలు పూరించి ఎన్నికల సంఘం నియమించిన బూత్ లెవల్ అధికారులకు (బీఎల్ఓ) తిరిగివ్వకుంటే ఓటు గల్లంతు కానుంది. ఈ క్రమంలో ఎన్నికల సంఘం ఫారాల పూరింపును కొంత సడలించింది. వివరాలు నింపేందుకు ఏవైనా సమస్యలున్నట్లయితే కేవలం మూడో కాలంలో ప్రస్తుత చిరునామా రాసి ఇవ్వాలని సూచిస్తోంది. అసంపూర్తి వివరాలకు సంబంధించి ఎన్నికల సంఘం ఇచ్చే నోటీసుకు నిర్దేశించిన ఏదేని ఐడీ కార్డుతో బదులివ్వడం ద్వారా ఓటు హక్కును ఇక్కడే ఉంచుకునే అవకాశం ఉంటుంది. వివరాలను నింపలేక ఎన్యూమరేషన్ ఫారాన్ని ఇంట్లోనే ఉంచుకుంటే మాత్రం ఓటు రద్దవుతుందనే విషయాన్ని అధికారులు గుర్తుచేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఓటరు నమోదు పత్రాలు నింపడానికి సహాయ పడేందుకు ఎన్నికల సంఘం కొత్తగా మరిన్ని హెల్ప్‌లైన్లను ఏర్పాటు చేసింది.

**బీఎల్ఓల ఇక్కట్లు...**

ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో బాగంగా పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ పత్రాలను తిరిగి సేకరించేందుకు పలుచోట్ల బీఎల్ఓలు అవస్థలు పడుతున్నారు. చిరునామాలు మారడం, పట్టణాల్లో ఓటు హక్కు ఉన్నవారికి గ్రామాల్లోనూ ఉండడం వంటి కారణాలతో ప్రక్రియ నెమ్మదిగా సాగుతోంది. బీఎల్వోలు ఇంటింటికీ వెళ్లి ఆరా తీస్తున్నా, కొందరి ఓటర్ల ఆచూకీ లభించడం లేదు. రెండు ప్రాంతాల్లో ఓట్లు ఉన్నవారు పట్టణాల్లో ఓటును వదిలించుకోవాలని చూస్తున్నారు. ఇప్పటికే వారు స్వగ్రామాల్లో ఎన్యూమరేషన్ పత్రాలను తీసుకున్నారు. దీంతో వారు తిరిగి బీఎల్ఓలకు పత్రాలను సమర్పించడం లేదు. మృతులు, శాశ్వతంగా వలస వెళ్లిన వారి ఓట్లను తొలగిస్తున్నారు. గ్రామాలను వదిలి వెళ్లిన జాబితాను ప్రత్యేకంగా తయారు చేస్తున్నారు. అందుబాటులో లేని ఇంటి ఓనర్లను ఫోన్లో సంప్రదిస్తున్నారు. కొంతమంది సమయం ఉంది కదా! అని దాట వేస్తుండగా, మరికొందరి ఫోన్లు పని చేయక పోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో పక్కింటి వారితో మాట్లాడి స్థానికంగా ఉండటం లేదని వివరాలు నమోదు చేసుకుం టున్నారు. ఆగస్టు 3తో గడువు ముగుస్తుండటంతో అధికార యంత్రాంగం పూర్తిగా సర్ ప్రక్రియపైనే దృష్టి పెట్టింది.

**తేల్చుకోని డబుల్ ఓటర్లు**

హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో నివసిస్తున్న వారిలో కొంతమందికి గ్రామాల్లోనూ ఓట్లున్నాయి. అక్కడే ఉంచుకోవాలా? ఇక్కడ కొనసాగించాలా? అనే మీమాంసలో ఉన్నారు. గ్రామాల్లో భూములు, ఇండ్లు ఉన్నవారు అక్కడి జాబితాల్లోనే పేర్లు ఉంచేందుకు ఆసక్తి చూపిస్తున్నట్లు సమాచారం. వీరందరికీ నగరంలో ఎన్యూమరేషన్ ఫారాలు అందించగా తిరిగి అప్పగించాలని కోరుతున్నప్పటీ పట్టించుకోవట్లేదు. సంబంధిత బీఎల్వోలకు అప్పగించి ఎక్కడ నమోదు చేసుకున్నారో చెబితే ఆ విషయాన్ని 'సర్'లో నమోదు చేస్తామని ఎన్నికల సంఘం చెబుతున్నా పట్టించుకోవడం లేదు. ఫలితంగా ఫారాల అందజేత కార్యక్రమం నగరాల్లో మందకొడిగా సాగుతోంది.

**బూత్‌ల వారీగా డిజిటలైజేషన్...**

రాష్ట్ర వ్యాప్తంగా బూత్‌ల వారీగా బీఎల్ఓలు ఓటర్లకు సంబంధించిన వివరాలను డిజిటలైజ్ చేస్తున్నారు. ప్రతి రోజు తమకందిన ఎన్యూమరేషన్ ఫారాలను నమోదు ఎన్నికల సంఘం వెబ్‌సైట్లో నమోదు చేసి వివరాలను పై అధికారులకు నివేదిస్తున్నారు. అందుబాటులో లేని, ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయిన, మృతిచెందిన వారి వివరాలను పొందుపర్చి, తొలగింపు జాబితాలో చేరుస్తున్నారు. ఓటర్లు పూరించిన ఎన్యూమరేషన్ ఫారాలను సకాలంలో తిరిగి సమర్పించకపోవడంతో డిజిటలైజేషన్ ప్రక్రియ మందకొడిగా సాగుతోంది.

## కార్గిల్ వీరులకు చంద్రబాబు, పవన్ నివాళి త్యాగాలను స్మరించుకున్న నేతలు

(మొదటిపేజీ తరువాయి)
కాపాడేందుకు ప్రాణత్యాగం చేసిన సైనికుల అసమాన ధైర్యసాహసాలను, త్యాగాలను వారు ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ మేరకు ఇరువురు నేతలు సామాజిక మాధ్యమం 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా తమ సందేశాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందిస్తూ.. "అసాధారణ ధైర్యసాహసాలతో దేశానికి ఘన విజయాన్ని అందించిన యోధులకు నివాళులు అర్పిస్తున్నాను. అత్యంత దుర్భేద్యమైన భూభాగం, ప్రతికూల పరిస్థితులను సైతం లెక్కచేయకుండా దేశ సార్వభౌమత్వాన్ని కాపాడారు. వారి అత్యున్నత త్యాగం, అసమాన పరాక్రమం తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయి. ఇది భారతీయ దేశభక్తికి, జాతీయ గర్వానికి శాశ్వత ప్రతీకగా మిగిలిపోతుంది" అని పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తన సందేశంలో పేర్కొంటూ.. "అసాధారణ శౌర్యంతో, నిస్వార్థ త్యాగంతో త్రివర్ణ పతాక గౌరవాన్ని, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడిన అమరవీరులకు వినమ్ర నివాళులు. కార్గిల్ కేవలం ఒక యుద్ధ విజయం మాత్రమే కాదు.. అది అజేయమైన ధైర్యానికి, భారతదేశ అచంచల స్ఫూర్తికి నిదర్శనం. మన పవిత్ర మాతృభూమిలోని ప్రతి అంగుళాన్ని మన సైనిక యోధులు ప్రాణాలకు తెగించి తిరిగి స్వాధీనం చేసుకున్నారు. వారి త్యాగాల పునాదిపైనే మనం నేడు ప్రశాంతంగా జీవిస్తున్నాం" అని తెలిపారు.

## 21 ఏళ్లకే ఎమ్మెల్యే, ఎంపీ.. కేంద్రానికి సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రతిపాదన

యువతను చట్టసభల్లోకి పెద్ద ఎత్తున తీసుకురావాలనే లక్ష్యంతో, శాసనసభ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే కనీస వయోపరిమితిని 25 ఏళ్ల నుంచి 21 ఏళ్లకు తగ్గించాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 21 ఏళ్లకే యువత సివిల్ సర్వెంట్లుగా, మేయర్లుగా బాధ్యతలు చేపడుతున్నప్పుడు, వారికి చట్టసభల్లో పోటీ చేసే అవకాశం ఎందుకు ఇవ్వకూడదని ఆయన ప్రశ్నించారు. ఐఏఎన్ఎస్ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రేవంత్ రెడ్డి ఈ విషయాలు వెల్లడించారు. "21 ఏళ్లకే ఐఏఎస్, ఐపీఎస్ అధికారులుగా, జిల్లా పంచాయతీ చైర్‌పర్సన్‌లుగా నియమిస్తున్నాం. అలాంటప్పుడు అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి ఎందుకు అనుమతించకూడదు? దేశ జనాభాలో దాదాపు 30 శాతం ఉన్న 'జెన్ జీ' తరం గొంతుక చట్టసభల్లో వినిపించాలి. వారికి ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా, మంత్రులుగా పనిచేసే అవకాశాలు రావాలి" అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై ఆగస్టు మొదటి వారంలో రాష్ట్ర శాసనసభ, మండలి ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి, వయోపరిమితి తగ్గింపు కోరుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించి కేంద్రానికి పంపిస్తామని సీఎం ప్రకటించారు. గతంలో రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయసును 21 నుంచి 18 ఏళ్లకు తగ్గించారని, ఇప్పుడు ఎన్నికల్లో పోటీ చేసే వయసును తగ్గించాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన గుర్తుచేశారు. ఇదే సందర్భంగా తెలంగాణ అభివృద్ధిపైనా రేవంత్ మాట్లాడారు. రీజనల్ రింగ్ రోడ్, మెట్రో రైల్, మూసీ నది అభివృద్ధి వంటి ప్రాజెక్టులపై తుది నిర్ణయాలు రావాల్సి ఉందని తెలిపారు. "ప్రధాని మోదీ ఈ దేశానికి ప్రధాని. ఆయన గుజరాత్‌ను, తెలంగాణను వేర్వేరుగా చూడకూడదు. గుజరాత్ తరహాలోనే తెలంగాణ అభివృద్ధికి కేంద్రం సహకరించాలి. వికసిత భారత్ లక్ష్యంలో తెలంగాణ 10 శాతం వాటా అందించాలని కోరుకుంటున్నాను" అని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో ఎంపీ, ఎమ్మెల్యేగా పోటీ చేయాలంటే కనీస వయసు 25 సంవత్సరాలు. అదే, రాజ్యసభ సభ్యుడిగా, శాసనమండలి సభ్యుడిగా పోటీ చేయాలంటే కనీస వయసు 30 సంవత్సరాలు ఉండాలి.

## మన యువశక్తిని చూసి గర్వపడుతున్నా: మోదీ

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 136వ ఎపిసోడ్‌లో దేశ యువత సాధిస్తున్న విజయాలపై ప్రశంసల వర్షం కురిపించారు. అంతరిక్షం నుంచి సైన్స్ ఒలింపియాడ్స్ వరకు వివిధ రంగాల్లో యువత అద్భుత ప్రతిభ కనబరుస్తోందని, దేశ యువశక్తిని చూసి తాను ఎంతో గర్వపడుతున్నానని అన్నారు. ఇటీవల విజయవంతమైన 'విక్రమ్ 1' ప్రయోగం ప్రతి భారతీయుడి హృదయాన్ని గర్వంతో నింపిందని మోదీ పేర్కొన్నారు. ఇది వికసిత భారత్ లక్ష్యంలో ప్రైవేటు రంగం అభివృద్ధి చేసిన తొలి రాకెట్ అని, భారత అంతరిక్ష రంగంలో ఇదొక చారిత్రాత్మక ఘట్టమని అభివర్ణించారు. ఒకప్పుడు ఊహించలేనిదాన్ని మన యువ ఆవిష్కర్తలు సుసాధ్యం చేశారని, వారిలో అసాధారణ నైపుణ్యం, పట్టుదల ఉన్నాయని కొనియాడారు. చాలాకాలంగా ప్రైవేటు రంగానికి దూరంగా ఉన్న అంతరిక్ష రంగాన్ని యువత ఆసక్తిని దృష్టిలో ఉంచుకుని తెరిచామని, దాని ఫలితాలను నేడు ప్రపంచం చూస్తోందని వివరించారు. అంతరిక్ష రంగంలోనే కాకుండా, సైన్స్ రంగంలోనూ మన యువత దేశానికి గర్వకారణంగా నిలుస్తోందని ప్రధాని తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన సైన్స్ ఒలింపియాడ్స్‌లో భారత విద్యార్థులు అద్భుత ప్రదర్శన కనబరిచారని చెప్పారు. ఈ నెలలో జరిగిన ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, మ్యాథమెటిక్స్ ఒలింపియాడ్స్‌లో మన విద్యార్థులు సత్తా చాటారని తెలిపారు. ఫిజిక్స్ ఒలింపియాడ్స్‌లో మన ఐదుగురు విద్యార్థులు స్వర్ణ పతకాలు సాధించారని, దీంతో భారత్ మొదటి స్థానంలో నిలిచిందని మోదీ హర్షం వ్యక్తం చేశారు. గత పదేళ్లుగా ఫిజిక్స్ ఒలింపియాడ్స్‌లో భారత విద్యార్థులు స్వర్ణ లేదా రజత పతకాలు సాధిస్తూ వస్తున్నారని గుర్తుచేశారు. కెమిస్ట్రీ ఒలింపియాడ్స్‌లో పాల్గొన్న విద్యార్థులందరూ స్వర్ణ పతకాలు గెలుచుకున్నారని, ఇది ఇప్పటివరకు అత్యుత్తమ ప్రదర్శన అని పేర్కొన్నారు. అలాగే, బయాలజీ ఒలింపియాడ్స్‌లో స్వర్ణంతో సహా పలు పతకాలు, మ్యాథమెటిక్స్ ఒలింపియాడ్స్‌లో రెండు స్వర్ణాలు, నాలుగు రజతాలు సాధించారని వివరించారు. దేశ యువశక్తిని చూసి తాను ఎంతో గర్వపడుతున్నానని అన్నారు. భవిష్యత్తులో మరింత మంది యువత ఇలాంటి ఒలింపియాడ్స్, హ్యాకథాన్లలో పాల్గొని దేశానికి గర్వకారణంగా నిలుస్తారన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

## పరీక్షల సంస్కరణలకు హైపవర్డ్ టాస్క్‌ఫోర్స్.. నందన్ నీలేకనికి బాధ్యతలు!

దేశవ్యాప్తంగా పరీక్షల నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలు, పేపర్ లీక్‌ల ఆరోపణల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. పరీక్షల సంస్కరణల కోసం ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు, ఆధార్ రూపశిల్పిగా పేరుగాంచిన నందన్ నీలేకని నేతృత్వంలో ఒక హైపవర్డ్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం ప్రకటించారు. ఈ టాస్క్‌ఫోర్స్ ఇచ్చే నివేదిక ఆధారంగా, భవిష్యత్తులో జరిగే పరీక్షల విశ్వసనీయతను కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. "విద్యార్థుల భవిష్యత్తు కోసం భారత ప్రభుత్వం నిరంతరం అనేక చర్యలు తీసుకుంటోంది. వారి భవిష్యత్తుతో చెలగాటమాడిన వారు ఇప్పటికే జైళ్లలో మగ్గుతున్నారు. ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను కూడా ఏర్పాటు చేశాం. కఠినమైన చట్టపరమైన నిబంధనలతో కొత్త చట్టాన్ని పార్లమెంటులో తీసుకురావడానికి కూడా సిద్ధమవుతున్నాం. అయితే, మనం భవిష్యత్తును కూడా చూడాలి. మన పరీక్షా వ్యవస్థ విశ్వసనీయంగా, పారదర్శకంగా ఉండాలి. సాంకేతికతను గరిష్ఠంగా వినియోగించుకోవాలి. ఈ అంశాలన్నింటినీ దృష్టిలో ఉంచుకుని, ప్రపంచ ప్రఖ్యాత టెక్నాలజీ నిపుణుడు నందన్ నీలేకని నాయకత్వంలో హైపవర్డ్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం" అని వివరించారు. ఈ టాస్క్‌ఫోర్స్‌లో నీలేకనితో పాటు ఇస్రో మాజీ ఛైర్మన్ ఎస్. సోమనాథ్, ఐబీ మాజీ డైరెక్టర్ తపన్ డేకా, ఐఐటీ చెన్నై డైరెక్టర్ వి. కామకోటి, మాజీ విద్యాశాఖ కార్యదర్శి అనితా కర్వాల్, లాజిస్టిక్స్ నిపుణుడు అమృత్ లాల్ మీనా వంటి ప్రముఖులు సభ్యులుగా ఉంటారని అధికారిక ప్రకటన వెలువడింది. ఈ కమిటీ పరీక్షల సంస్కరణలపై దృష్టి సారించి, వీలైనంత త్వరగా నివేదిక సమర్పిస్తుందని ప్రధాని తెలిపారు. దేశవ్యాప్తంగా వివిధ పోటీ పరీక్షల్లో అవకతవకలు జరిగాయని, పేపర్లు లీక్ అయ్యాయని ఆరోపిస్తూ విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ నిరసనల కారణంగా తీవ్ర ఒత్తిడి ఎదుర్కొన్న కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. ఆయన స్థానంలో, ప్రస్తుతం కేంద్ర ఆహార, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రిగా ఉన్న ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ అదనపు బాధ్యతలను అప్పగించారు. ఆదివారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. వినయంతో, పూర్తి బాధ్యతాయుతంగా ఈ విధులను నిర్వర్తిస్తానని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. తీవ్రమైన ఆరోపణలు, విద్యార్థుల ఆందోళనలతో విద్యాశాఖ గడ్డు కాలాన్ని ఎదుర్కొంటున్న తరుణంలో ప్రహ్లాద్ జోషి నియామకం ప్రాధాన్యత సంతరించుకుంది.

## కావేరి సెగ.. కర్ణాటకకు నిలిచిన తమిళనాడు బస్సులు

కావేరి నదీ జలాల వివాదం మరోసారి రెండు రాష్ట్రాల మధ్య ఉద్రిక్తతలకు దారితీసింది. కన్నడ సంఘాలు ఆదివారం నిరసనలకు పిలుపునివ్వడంతో, ముందుజాగ్రత్త చర్యగా తమిళనాడు నుంచి కర్ణాటకకు వెళ్లే బస్సు సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేశారు. హోసూరు సరిహద్దు వద్ద బస్సులను ఆపేయడంతో బెంగళూరు సహా ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తమిళనాడు నుంచి బయలుదేరిన ప్రభుత్వ బస్సులను హోసూరు బస్ స్టాండ్ వద్దనే అధికారులు నిలిపివేశారు. దీంతో కర్ణాటక వెళ్లాల్సిన ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడ్డారు. చాలామంది స్థానిక టౌన్ బస్సుల్లో తమిళనాడు సరిహద్దు వరకు ప్రయాణించి, అక్కడి నుంచి ఆటోరిక్షాలలో కర్ణాటకలోని అత్తిబెలెకు చేరుకున్నారు. అనంతరం వేరే బస్సులు లేదా ఇతర వాహనాల్లో బెంగళూరుకు తమ ప్రయాణాన్ని కొనసాగించారు. ఈ క్రమంలో ప్రయాణికులపై అదనపు ఆర్థిక భారం పడటంతో పాటు, వారి ప్రయాణ సమయం కూడా గణనీయంగా పెరిగింది. అయితే, కర్ణాటక నుంచి తమిళనాడుకు వచ్చే బస్సుల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగలేదు. బస్సులను మాత్రమే నిలిపివేసిన అధికారులు, ప్రైవేట్ కార్లు, వాణిజ్య వాహనాలు, సరుకు రవాణా వాహనాలను మాత్రం యథావిధిగా అనుమతించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు హోసూరు అత్తిబెలె సరిహద్దు వద్ద, ఇతర సున్నితమైన ప్రాంతాల్లో భారీగా పోలీసు బలగాలను మోహరించారు. దశాబ్దాలుగా కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల మధ్య కావేరి జలాల పంపకాల వివాదం కొనసాగుతున్న విషయం తెలిసిందే. తాజాగా కావేరి నదిపై మేకెదాటు వద్ద బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మించాలని కర్ణాటక ప్రతిపాదించడంతో ఈ వివాదం మళ్లీ రాజుకుంది. ఈ ప్రాజెక్టు వల్ల తమకు కేటాయించిన నీటి వాటాపై తీవ్ర ప్రభావం పడుతుందని, ట్రిబ్యునల్ ఆదేశాలను ఉల్లంఘించినట్లే అవుతుందని తమిళనాడు మొదటి నుంచి ఈ ప్రాజెక్టును తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ప్రస్తుతానికి సరిహద్దు ప్రాంతంలో పరిస్థితులను అధికారులు నిశితంగా గమనిస్తూ, భద్రతను కట్టుదిట్టం చేశారు.

## చదువులో గుజరాత్ వెనుకంజ

గాంధీనగర్ : దేశానికే గుజరాత్ మోడల్ రాష్ట్రమంటూ కేంద్రం గొప్పలు చెబుతుంటే చదువులో ఈ రాష్ట్రం వెనుకంజలో ఉన్నట్టు తాజా నివేదికలు ధ్రువీకరిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (ఎస్డీజీ) పురోగతి నివేదిక, పాఠశాల విద్య, ఉన్నత విద్యలో నమోదు, విద్యార్థుల అభ్యసన ఫలితాలలో గణనీయమైన అంతరాలను ఎత్తి చూపడంతో గుజరాత్ విద్యా రంగం ఇప్పుడు చర్చనీయాంశమైంది. అనేక కీలక విద్యా సూచికలలో గుజరాత్ జాతీయ సగటు కంటే వెనుకబడి ఉందని ఈ నివేదిక తెలుపుతోంది. ఇది విద్యార్థులు చదువు కొనసాగింపు, ఉన్నత విద్య, తరగతి గది అభ్యసనంపై ఆందోళనలను రేకెత్తిస్తోంది.

**తగ్గిన ఇంటర్ విద్యార్థులు**

202425 ఎస్డీజీ పురోగతి నివేదిక ప్రకారం... గుజరాత్‌లో కేవలం 50.82 శాతం మంది విద్యార్థులు మాత్రమే ఉన్నత మాధ్యమిక విద్యను పూర్తి చేస్తున్నారు. ఇది జాతీయ సగటు అయిన 61.14 శాతం కంటే తక్కువ. అదే విధంగా 49.18 శాతం మంది విద్యార్థులు 12వ తరగతి పూర్తి చేయరని గణాంకాలు సూచిస్తున్నాయి. అంటే, దాదాపు ప్రతి ఇద్దరు విద్యార్థులలో ఒకరు ఉన్నత మాధ్యమిక విద్యను పూర్తి చేయకముందే చదువు మానేస్తున్నారు. ఇది నివేదికలో ఎత్తి చూపిన అతిపెద్ద ఆందోళనలలో ఒకటి కావడం గమనార్హం. అంతేకాక గుజరాత్ జాతీయ సగటు కంటే 10 శాతం పాయింట్లకు పైగా వెనుకబడి ఉంది. దీన్ని బట్టి విద్యార్థులు పాఠశాల విద్యను చివరి వరకు కొనసాగించడంలో తీవ్రమైన సవాళ్లు ఉన్నాయని సూచిస్తోంది.

* **కళాశాల నమోదులో 23వ స్థానంలో గుజరాత్**

విద్యార్థులు పాఠశాల నుంచి కళాశాలకు మారడం మరో ఆందోళన కలిగించే అంశంగా కనిపిస్తోంది. నివేదిక యొక్క 202223 తాత్కాలిక డేటా ప్రకారం, తృతీయ (కళాశాల) విద్యలో గుజరాత్ స్థూల నమోదు నిష్పత్తి 26.2 శాతం కాగా, జాతీయ సగటు 29.5 శాతంగా ఉంది. ఈ గణాంకాల ప్రకారం, అర్హత ఉన్న విద్యార్థులలో దాదాపు 73.8 శాతం మంది అధికారిక ఉన్నత విద్యా వ్యవస్థకు దూరంగానే ఉన్నారు.

## కొమురవెల్లిలో రైల్వే హాల్ట్ స్టేషన్

కొమురవెల్లి : తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి మోడీ ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తున్నదని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి తెలిపారు. ఆదివారం కొమురవెల్లి పుణ్యక్షేత్రంలో రైల్వే హాల్ట్ స్టేషన్‌ను కిషన్‌రెడ్డి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఇది ఒక చారిత్రాత్మకమైన ఘట్టమన్నారు. రెండేండ్లలో ఈ స్టేషన్‌ను నిర్మించి స్వామి వారి సన్నిధిలో భక్తులకు అంకితం చేస్తున్నామని.. దూర ప్రాంతాల నుంచి స్వామి వారి దర్శనా నికి వచ్చే వారికి ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. హైదరాబాద్ నుంచి కేవలం రూ.20తో ఇక్కడికి రావచ్చన్నారు. ప్రస్తుతం డీజిల్‌తో నడుస్తున్న ఈ లైన్‌ను త్వరలోనే రూ.300 కోట్లతో విద్యుద్దీకరిస్తామన్నారు. ఈ ఏడాది డిసెంబర్ 31తేదీ లోగా సిరిసిల్లకు రైలు ప్రారంభిస్తా మన్నారు. వచ్చే ఏడాది వేములవాడ, 2029లోగా కొత్తపల్లి వరకు ఈ రైల్వేలైన్ పనులు పూర్తి చేస్తామన్నారు. హైదరా బాద్ నుంచి యాదాద్రి వరకు రూ.500 కోట్లతో నిర్మించ బోయే ఎంఎంటీఎస్ రైలుకు రాష్ట్ర ప్రభుత్వం త్వరగా భూసేకరణ చేసి ఇవ్వాల న్నారు. రూ.3500 కోట్లతో పాండురంగాపురం, భద్రాచలం పనులు పూర్తి చేయబోతున్నామని, తెలంగాణలో ఏకకాలంలో 40 రైల్వే స్టేషన్ల అభివృద్ధి జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఐదు వందేభారత్ ట్రైన్లను తెలంగాణకు ఇచ్చిందన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతుందనీ.. వచ్చే ఏడాది దాన్ని ప్రారం భించుకోబోతున్నామన్నారు రూ.5 లక్షల కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు బుల్లెట్ ట్రైన్ల ద్వారా జరుగుతోందని.. తెలంగాణ అభివృద్ధిలో బుల్లెట్ ట్రైన్లు గేమ్ చేంజర్ కాబోతు న్నాయన్నారు. ట్రిపుల్ ఆర్కు సంబంధించి త్వరలోనే మోడీ శుభవార్త అందిస్తారన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. లక్షలాది మంది మల్లన్న భక్తులు అనేక ఏండ్లుగా రైల్వే స్టేషన్ కావాలని కోరినట్లు తెలిపారు. ప్రభు త్వం వారి కోరికను నెరవేర్చిందన్నారు. అంతకుముందు కొము రవెల్లి మల్లన్న ఆలయాన్ని కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎంపీలు మాధవనేని రఘునందన్‌రావు, చామల కిరణ్ కుమార్ రెడ్డి, జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీలు పింగళి శ్రీపాల్ రెడ్డి, అంజిరెడ్డి, రాజ్యసభ సభ్యులు కే.లక్ష్మణ్ దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.

# జాతీయ ఉత్తమ సర్పంచ్ 2026 అవార్డు అందుకున్న కొప్పుల వెంకట్ రెడ్డి

* **అవార్డు అందజేసిన నేషనల్ బహుజన సాహిత్య అకాడమీ సంస్థ**

భువనగిరి, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ రాష్ట్రం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం కొండాపురం గ్రామ సర్పంచ్ జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు కొప్పుల వెంకట్ రెడ్డి కి ఆదివారం హైదరాబాదులోని బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన భవనంలో ఏర్పాటు చేసిన నేషనల్ బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణమూర్తి ఆధ్వర్యంలో నేషనల్ ఉత్తమ సర్పంచ్ 2026 అవార్డు పురస్కారం అందుకున్న కొప్పుల వెంకట్ రెడ్డి ఈ సందర్భంగా నేషనల్ బహుజన సాహిత్య అకాడమీ సంస్థ వారు మాట్లాడుతూ వెంకట్ రెడ్డి చేసిన సేవలను గుర్తించి సామాజిక కార్యక్రమాలను రాజకీయంగా కాకుండా తన వ్యక్తిగతంగా జిల్లాని తన సొంత మండలాన్ని గ్రామాన్ని అభివృద్ధి పదంలో తీర్చిదిద్దాలనే సంకల్పంతో ముందుకు వచ్చి ఆయన చేసిన సేవలను వారు కొనియాడారు ఇంకా మునుముందు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని వారన్నారు. జిల్లాకు నా సొంత ఊరికి నా సొంత మండలానికి సేవ చేయాలనే లక్ష్యంతోనే ముందుకు వచ్చానని నా గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించి ఏకగ్రీవంగా సర్పంచ్ పదవి బాధ్యతలు అప్పజెప్పారన్నారు. మోట కొండూరు మండలానికి స్వర్గపురి రథం అందజేశానని అంతేకాకుండా గ్రామ ప్రజల కోసం వారి సాధకబాధకాలలో ముందుంటూ ఆపదలో ఉన్నవారికి నాకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందిస్తున్నానని తెలిపారు రాబోయే రోజుల్లో నా సొంత మండలం తో



పాటు జిల్లాలో సేవా కార్యక్రమాలు విస్తరింప చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు రాష్ట్రంలో ప్రతి సర్పంచ్ తన సొంత గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో ముందుండాలని కోరారు ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులు నేషనల్ బహుజన సాహిత్య అకాడమీ సంస్థ సభ్యులు అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు

## వర్షం కోసం బొడ్రాయికి జలాభిషేకం చేసిన కౌన్సిలర్స్



భువనగిరి, ప్రజాస్ఫూర్తి : ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో మంచి వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, చెరువులు నిండి రైతులకు మేలు జరగాలని ఆకాంక్షిస్తూ భువనగిరి మున్సిపల్ పట్టణంలో ఆదివారం సంప్రదాయ పద్ధతిలో బొడ్రాయికి జలాభిషేకం నిర్వహించారు. 23వ వార్డు కౌన్సిలర్ బర్రె పూజిత జహంగీర్, 24 వ కౌన్సిలర్ చల్లగురుల కృష్ణవేణి రఘుబాబు వార్డుకు చెందిన మహిళలు బిందెలలో మంచినీటిని తీసుకొచ్చి బొడ్రాయిపై పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామీణ సంప్రదాయాన్ని పాటిస్తూ వానదేవుడిని ప్రార్థించి, త్వరలోనే విస్తారంగా వర్షాలు కురవాలని మొక్కుకున్నారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ బర్రె పూజిత జహంగీర్ మాట్లాడుతూ, "ప్రజలు, రైతులంతా వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు. ప్రకృతి కరుణించి సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఈ ప్రత్యేక పూజలు నిర్వహించాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రత్నపురం పద్మ,పబ్బతి హరికృష్ణ గౌడ్, గుండెబోయిన సురేష్ యాదవ్, G పావని,మణెమ్మ,శంకరమ్మ, బాలమణి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## వరుణ దేవుడు కరుణించి వర్షాలు పడాలని బొడ్రాయికి నీళ్లు పోసిన గొల్లపల్లి గ్రామస్తులు



వలిగొండ, ప్రజాస్ఫూర్తి : గత కొన్ని రోజులుగా వర్షాలు పడకపోవడంతో ఇకనైనా వరుణ దేవుడు కరుణించి సమృద్ధిగా వర్షాలు పడాలని వలిగొండ మండలంలోని గొల్లపల్లి గ్రామస్తులు ఆదివారం గ్రామంలోని బొడ్రాయికి నీళ్లు పోసే కార్యక్రమాన్ని చేపట్టారు జులై మాసం కూడా ముగుస్తున్నప్పటికీ ఇప్పటివరకు వర్షాలు పడకపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు వేసిన చేనులు చేతికొచ్చే పరిస్థితి లేకపోవడంతో బొడ్రాయికి నీళ్లు పోస్తే నన్న వర్షాలు కురుస్తాయన్న ఆశతో గ్రామస్తులు ఈ నిర్ణయాన్ని తీసుకుని భక్తిశ్రద్ధలతో బొడ్రాయికి నీళ్లు పోశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిన్నంశెట్టి రాణి మధు ఉప సర్పంచ్ వెల్దండ కృష్ణారెడ్డి వార్డ్ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## పలువురు టీబీజికేఎస్ లో చేరిక

* **కండువా కప్పి ఆహ్వానించిన ఎంపీ వద్దిరాజు**




ప్రజాస్ఫూర్తి ,కొత్తగూడెం : కొత్తగూడెం పట్టణంలో గల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర చర్చ సమక్షంలో కొత్తగూడెం సింగరేణి ప్రాంతానికి చెందిన పీవీకే 5 నుండి ఓవర్ మెన్స్ గోల్కొండ నవీన్ , ఎస్.కె హలీం , వినీత్ , వసీం , అజీజ్ బృందం టీబీజీకేఎస్ ముఖ్య ప్రధాన కార్యదర్శి కృష్ణ ఆధ్వర్యంలో టీబీజీకేఎస్ యూనియన్ లో జాయిన్ అయ్యారు . ఎంపీ వద్దిరాజు రవిచంద్ర వారికి కండువాలు కప్పి సాధారణంగా యూనియన్ లోకి ఆహ్వానించారు . ఈ సందర్భంగా వద్దిరాజు మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వంలో ఓవర్ మెన్స్ గా ఉద్యోగాలు ఇచ్చారని, అలానే కారుణ్య నియామకాలు చేపట్టడంతో పాటు సింగరేణి కార్మికులకు అనేక సదుపాయాలు కల్పించారని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, సంయుక్త కార్యదర్శి వసికర్ల కిరణ్ సెంట్రల్ కమిటీ సభ్యులు బోరింగ్ శంకర్, ఈశ్వర్ , వెంకటేష్,సూరజ్,అశోక్ రాములు, అన్వర్, వల్లల రాయాలింగు,కోటేశ్వరరావు,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## యు.ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షుడిగా సిరికొండ అర్జున్



జనగామ, ప్రజాస్ఫూర్తి : యునైటెడ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడిగా సిరికొండ అర్జున్, జిల్లా కార్యదర్శిగా యాకన్న రాథోడ్‌ను రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ రవి నియమించారు. ఈ సందర్భంగా నూతన నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారం, ప్రభుత్వ విద్య బలోపేతం, స్కాలర్ షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్,హాస్టల్ సౌకర్యాల కోసం నిరంతరం పోరాడుతామని తెలిపారు. జిల్లా లోని ప్రతి మండలం లో యు.ఎస్.ఎఫ్.ఐ కమిటీ లను ఏర్పాటు చేసి విద్యార్థుల హక్కుల సాధనకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

## రాజకీయ కక్షతోనే వజ్రా రైస్ ఇండస్ట్రీపై దాడులు

**: మామిడి అంజయ్య**




ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: వట్టే జానయ్య యాదవ్‌కు చెందిన వజ్రా రైస్ ఇండస్ట్రీపై జరిగిన దాడులు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమేనని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆరోపించారు. వారం రోజులుగా వజ్రా రైస్ ఇండస్ట్రీపై జరుగుతున్న ప్రచారం, ఆరోపణలు అన్నీ అవాస్తవాలని ఆయన పేర్కొన్నారు.ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక అధికారులకు సంబంధం లేకుండా నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చిన అధికారులే మిల్లుపై తనిఖీలు నిర్వహించారని, ఆ సమయంలో స్థానిక అధికారులు లేకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. వజ్రా రైస్ ఇండస్ట్రీ విషయంలో ఎలాంటి నోటీసు ఇవ్వకుండా నేరుగా దాడులకు దిగడం వెనుక రాజకీయ ఉద్దేశాలే ఉన్నాయని ఆరోపించారు. ప్రభుత్వం నిర్దేశించిన సీఎంఆర్ బియ్యం సరఫరాలో ఎప్పుడూ విఫలం కాలేదని, ఇప్పటివరకు మిల్లుపై ఒక్క ఫిర్యాదు కూడా నమోదు కాలేదని చెప్పారు.వట్టే జానయ్య యాదవ్ పై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని ఖండించాలని మామిడి అంజయ్య విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు మామిడి అంజయ్య ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, పట్టణ అధ్యక్షుడు కుంభం నాగరాజు, కొన్నె మంజుల గౌడ్, నారాయణదాసు కవిత, ఆవుల అంజయ్య, బొల్లె సైదులు,మామిడి శోభన్, నాయకులు చాంప్ల, బోడ పట్ల మధు, చింతకాయల జానయ్య, దీపమాల, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్గిల్ విజయ్ దివాస్



ప్రజాస్ఫూర్తి,నల్లగొండ : 27వ కార్గిల్ విజయ్ దివాస్ ను మాజీ సైనిక సంక్షేమ సంఘంఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సైనిక్ భవన్లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్గిల్ యుద్ధంలో వీర మరణం పొందిన అమరవీరుల సతీమణులను తల్లిదండ్రులను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మాజీ సైనిక సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు సంది పాపిరెడ్డి మాట్లాడుతూ, కార్గిల్ యుద్ధంలో ఎంతోమంది సైనికులు వీరోచిత పోరాటం చేసి అమరులయ్యారన్నారు వారిని స్మరించుకోవడం మన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కత్తి భాస్కర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ రాజు కోశాధికారి రాములు , ఉపాధ్యక్షులు కోటేష్ తదితర మాజీ సైనికులు పాల్గొన్నారు.

## విత్తన మేళా – ప్రత్యామ్నాయ పంటల సాగు

* **జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



జనగామ,ప్రజాస్ఫూర్తి : ఖరీఫ్ సీజన్‌లో నెలకొన్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు వరి పంట పై మాత్రమే ఆధారపడకుండా ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించేందుకు జిల్లాలో జూలై 27 నుంచి 29 వరకు కంటినజెన్సీ విత్తన మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. 27 న ఉదయం 10 గంటల నుంచి 29 వరకు బచ్చన్నపేట, మల్కాపూర్ (చిల్పూర్),దేవరుప్పుల,ఘనపూర్ (స్టేషన్), ఓబుల్‌కేశవాపూర్ (జనగామ), ఏడునూతుల (కొడకండ్ల), బండ్లగూడెం (లింగాల ఘణపురం), నర్మెట్ట, పాలకుర్తి, రఘునాథపల్లి, జఫర్‌గడ్, తరిగొప్పుల రైతు వేదికల్లో ఈ మేళా నిర్వహించనున్నారు. వరి పంటకు ప్రత్యామ్నాయంగా కంది, పెసర, మినుము, నువ్వులు, జొన్న, మొక్కజొన్న, సజ్జలు, కొర్రలు, రాగులు తదితర పంటల నాణ్యమైన విత్తనాలను వివిధ విత్తన సంస్థలు, సహకార సంఘాలు, వ్యవసాయ శాఖ ప్రత్యేక స్టాళ్ల ద్వారా రైతులకు అందుబాటులో ఉంచనున్నారు. పంటల ఎంపిక, విత్తనాల మోతాదు,సాగు యాజమాన్య పద్ధతులు, ప్రభుత్వ పథకాల పై వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సాంకేతిక సలహాలు అందించనున్నారు. రైతు కోరిన విత్తన రకం సంబంధిత రైతు వేదికలో అందుబాటులో లేకపోతే, ఇతర కేంద్రాల నుంచి సమకూర్చి అందించే ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేశామని కలెక్టర్ తెలిపారు. జిల్లా లోని రైతు లందరూ ఈకంటినజెన్సీ విత్తన మేళా ను సద్వినియోగం చేసుకుని ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకొని నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలకు బయలుదేరిన చుంచుపల్లి మండల కార్మికులు



ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం : తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘం ఏఐటియుసి రాష్ట్ర మూడవ మహాసభలు ఖమ్మం పట్టణంలో నిర్వహిస్తుండగా చుంచుపల్లి మండల ఎఐటియుసి ఉద్యోగ , కార్మికులు మహాసభలకు బస్సులలో అధిక సంఖ్యలో కార్మికులు బయలుదేరారు. బస్సులను జెండా ఊపి ప్రారంభించిన సిపిఐ చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి . ఈ సందర్భంగా వాసిరెడ్డి మురళి మాట్లాడుతూ కార్మికుల హక్కుల శ్రేయస్సు కొరకు ఏఐటీయూసీ ఎంతగానో కృషి చేస్తుందని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో విద్యానగర్ కాలనీ సర్పంచ్ భూక్య శాంతి శ్రీ ,సంఘ నాయకులు బండా రామకృష్ణ , దుర్గాప్రసాద్ , కిషోర్ ,సురేష్ , మంజుల వివిధ గ్రామాలకు చెందిన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సామూహిక బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



భువనగిరి, ప్రజాస్ఫూర్తి : ఆషాఢ మాస బోనాల ఉత్సవాల సందర్భంగా భువనగిరి పట్టణంలో కుమ్మరి కులస్థులు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన సామూహిక బోనాల మహోత్సవంలో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాడూరి నర్సింహా ఆహ్వానం మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బోనాల పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం ఆనందదాయకమని అన్నారు. అమ్మవారి కృపాకటాక్షాలతో భువనగిరి నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్పర్సన్ తంగేళ్లపల్లి వాణి రవికుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, పట్టణ ప్రజా ప్రతినిధులు,సీనియర్ నాయకులు, కుమ్మరి సంఘం ప్రతినిధులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

## పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి.. అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం



భువనగిరి, ప్రజాస్ఫూర్తి : భువనగిరి పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలనే లక్ష్యంతో కొనసాగుతున్న అభివృద్ధి పనులను భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా భువనగిరి పట్టణంలోని కోర్టు సమీపంలో కొనసాగుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులు మరియు ఆర్‌బీ నగర్ వద్ద చేపడుతున్న ఫుట్‌పాత్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా, నిర్దేశించిన ప్రమాణాలను పాటిస్తూ నిర్ణీత గడువులోపు నిర్మాణ పనులను పూర్తి చేయాలన్నారు. ప్రజలకు మెరుగైన రహదారులు, పారిశుద్ధ్య సౌకర్యాలు, సురక్షితమైన నడక మార్గాలు అందుబాటులోకి తీసుకురావడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అనంతరం భువనగిరి పాత బస్టాండ్ మార్కెట్ వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్ పర్సన్ తంగేళ్లపల్లి వాణి రవికుమార్, నాయకులు పోతన ప్రమోద్ కుమార్, బర్రె జహంగీర్ ,పోతంశెట్టి వెంకటేశ్వర్లు , ఇంకాపట్టణ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు...

## లింగ నిర్ధారణ అనంతరం అక్రమ అబార్షన్.. మహిళ మృతి, నలుగురి పై కేసు

జనగామ, ప్రజాస్ఫూర్తి : లింగ నిర్ధారణ అనంతరం అక్రమంగా అబార్షన్ చేయించడం తో ఓ మహిళ మృతి చెందిన ఘటన పై జనగామ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. రఘునాథ్‌పల్లి మండలానికి చెందిన భాస్కర్ గౌడ్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు, కొలుకొండ గ్రామానికి చెందిన శ్రావణితో ఆయనకు వివాహం కాగా, వారికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అనంతరం శ్రావణి మళ్లీ గర్భం దాల్చడంతో ప్రసవం కోసం ఆమెను స్వగ్రామం లో ఉన్న తల్లి శోభ వద్ద ఉంచారు. ఫిర్యాదు ప్రకారం, ఆర్‌ఎంపీ శ్రవణ్ కుమార్ సూచనతో హనుమకొండ లోని ప్రవీణ్ డయాగ్నస్టిక్ సెంటర్ లో స్కానింగ్ చేయించి గర్భస్థ శిశువు ఆడ పిల్ల అని లింగ నిర్ధారణ చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం పట్టణానికి చెందిన ఏఎన్ఎం అనసూయ వద్దకు తీసు కెళ్లగా,ఇప్పటికే ఇద్దరు ఆడపిల్లలు ఉన్నందున గర్భస్రావం చేయించుకోవాలని సూచించినట్లు ఆరోపించారు. ఈ నెల 21న శ్రావణికి అబార్షన్ నిర్వహించగా, రెండు రోజుల తర్వాత తీవ్ర రక్తస్రావం కావడంతో ముందుగా హనుమకొండ లోని జయ ఆసుపత్రికి,అక్కడి నుంచి పరిస్థితి విషమించడం తో హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఈ నెల 25వ తేదీ తెల్లవారుజామున శ్రావణి మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. దీంతో భర్త భాస్కర్ గౌడ్ జనగామ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. నలుగురు ఏఎన్ఎం అనసూయ, ఆర్‌ఎంపీ శ్రవణ్ కుమార్, మృతురాలి తల్లి శోభ, డయాగ్నస్టిక్ సెంటర్ యజమాని పై కేసు నమోదు చేశారు. అనసూయ, శ్రవణ్ కుమార్ లను అదుపు లోకి తీసుకోగా, ప్రవీణ్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్ష పదవికి మాదిగలకు అవకాశం కల్పించాలి

**- బోయ లింగస్వామి**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: బీఆర్ఎస్ చౌటుప్పల్ మండల కమిటీ అధ్యక్షుడిగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి అవకాశం కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ డిమాండ్ చేశారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఆదివారం పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. టిఆర్ఎస్ ఏర్పడిన నాటి నుంచి చౌటుప్పల్ మండలంలో ఒక్కసారిగా కూడా మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకు మండల అధ్యక్ష పదవి ఇవ్వలేదని గుర్తు చేశారు. అధ్యక్ష పదవి చేపట్టే అన్ని అర్హతలు ఉన్న వ్యక్తులు బీఆర్ఎస్ పార్టీలో మండల స్థాయిలో చాలామంది ఉన్నారని, కానీ వాళ్ళను కేవలం ఓట్లు వేయించే కార్యకర్తలుగా మాత్రమే పార్టీ వాడుకుంటుందని ఆరోపించారు. మండలంలో మాదిగ సామాజిక వర్గం ఓట్ల అధిక సంఖ్యలో ఉన్న విషయం బిఆర్ఎస్ పార్టీ ఆలోచించాలని పేర్కొన్నారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు కూడా మండల పార్టీలో మాదిగలకు సముచిత న్యాయం కల్పించలేదని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం ఇప్పటికైనా పునరాలోచన చేసి ఖచ్చితంగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికే మండల అధ్యక్ష పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# చౌటుప్పల్ మున్సిపల్ బిజెపి ఫ్లోర్ లీడర్ గా బుడ్డ సురేష్



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో బిజెపి మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ బిజెపి ఫ్లోర్ లీడర్ ఎన్నిక ఆదివారం నిర్వహించారు. 18వ వార్డు కౌన్సిలర్ బుడ్డ సురేష్ ను బిజెపి ఫ్లోర్ లీడర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన బిజెపి ఫ్లోర్ లీడర్ బుడ్డ సురేష్ మాట్లాడుతూ మున్సిపల్ వ్యాప్తంగా ప్రజా సమస్యలపై గలమెత్తి, పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మున్సిపల్ తన ఎన్నికకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, బిజెపి మునుగోడు నియోజకవర్గ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు రమణగోని శంకర్, చౌటుప్పల్ మున్సిపల్ కౌన్సిలర్లు ఆలే శ్రీలత చిరంజీవి, పోలేపల్లి లక్ష్మీ ముత్తయ్య, నాయకులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, పోలోజు శ్రీధర్ బాబు, ఊడుగు వెంకటేశం గౌడ్, ఉబ్బు బుచ్చయ్య, కాసుల వెంకటేశం, కడవేరు పాండు, గుండెబోయిన వేణు, పర్నె అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కుషాయిగూడలో యువకుడు అదృశ్యం

*** కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు**



ప్రజాస్ఫూర్తి, కాప్రా : కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ 18 ఏళ్ల యువకుడు అదృశ్యమైన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఫిర్యాదుదారు జెనిగల సాయికిరణ్(24), యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్‌కు చెందినవాడు. ఉపాధి నిమిత్తం గత ఆరు నెలలుగా చక్రిపురంలోని శ్రీరామ్ బేకరీ సమీపంలోని సాయి నిలయంలో స్నేహితులతో కలిసి నివాసం ఉంటున్నాడు. సాయికిరణ్ తమ్ముడు జెనిగల శివ(18), ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేశాడు. తన అన్న పుట్టినరోజు సందర్భంగా ఈ నెల జూలై 21, 2026న మోత్కూర్ నుంచి కుషాయిగూడకు వచ్చి కొద్ది రోజుల పాటు అతని వద్దే ఉన్నాడు. అయితే జూలై 24, 2026న ఉదయం సుమారు 9:18 గంటలకు తన అన్నకు ఫోన్ చేసి తాను ఇంటికి వెళ్తున్నానని తెలిపాడు. అనంతరం తన తండ్రికి కూడా ఇంటికి వస్తున్నానని సమాచారం ఇచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే అప్పటి నుంచి ఇంటికి చేరుకోకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. శివ మొబైల్‌కు పలుమార్లు ఫోన్ చేసినా స్విచ్ ఆఫ్ వస్తుండటంతో పాటు బంధువులు, స్నేహితులు, తెలిసిన ప్రాంతాల్లో వెతికినా ఎలాంటి ఆచూకీ లభించలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో ఒకసారి ఇంటి నుంచి వెళ్లిపోయి మరుసటి రోజు తిరిగి వచ్చిన అనుభవం ఉండటంతో ఈసారి కూడా వస్తాడని ఎదురు చూసినప్పటికీ తిరిగి రాకపోవడంతో పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు. అదృశ్యమైన యువకుడు జెనిగల శివ ఎత్తు సుమారు 5.5 అడుగులు, తెలుపు రంగు చర్మవర్ణం కలిగి ఉండి, తెలుగు, ఇంగ్లీష్ భాషలు మాట్లాడగలడని పోలీసులు తెలిపారు. ఈ మేరకు కుషాయిగూడ పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి యువకుడి ఆచూకీ కోసం దర్యాప్తు చేపట్టారు.

కుషాయిగూడలో అక్రమ పశువుల రవాణా అడ్డుకున్న పోలీసులు

# 35 పశువుల స్వాధీనం – రెండు బొలెరో వాహనాలు సీజ్ – కేసు నమోదు



ప్రజాస్ఫూర్తి, కాప్రా : స్థానికులు అందించిన సమాచారంతో అప్రమత్తమైన కుషాయిగూడ పోలీసులు అక్రమంగా పశువులను తరలిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం... కుషాయిగూడ మార్కెట్ సమీపంలో అనుమానాస్పదంగా పశువులను తరలిస్తున్న వాహనాలను తనిఖీ చేయగా, వాటిలో 27 ఎద్దులు, 8 గేదెలు ఉన్నట్లు గుర్తించారు. విచారణలో నిందితులు ఈ పశువులను జగదేపూర్ మార్కెట్ నుండి జియాగూడకు తరలిస్తున్నట్లు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న మొత్తం 35 పశువులను గోశాలకు తరలించగా, అక్రమ రవాణాకు ఉపయోగించిన రెండు బొలెరో వాహనాలను సీజ్ చేశారు. ఈ ఘటనపై సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి, అక్రమ పశువుల రవాణాకు సంబంధించిన అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు కుషాయిగూడ పోలీసులు వెల్లడించారు.

# అజయ్ సారధి రెడ్డిని ఘనంగా సన్మానించిన కూరగాయల వ్యాపారస్తులు




మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్త సమీకృత కురగాయల మార్కెట్ వినియోగంలోకి తేవడానికి వివిధ దశలుగా ఆందోళనలను నిర్వహించి ప్రజాక్షేత్రంలో, మున్సిపల్ సమావేశంలో కలెక్టర్ కార్యాలయంలో ఆందోళనలు నిర్వహించి ప్రజాప్రతినిధుల అధికారుల సహకారంతో వినియోగంలోకి తెచ్చిన స్థానిక 33వ వార్డు కౌన్సిలర్ సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి .అజయ్ సారధి రెడ్డికి ఆదివారం కూరగాయల మార్కెట్ వ్యాపారస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బొకే అందించి, శాలువాకప్పి, మిఠాయిల తినిపించి తన చిత్రపటాన్ని అందించారు. ఈ సందర్భంగా సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ 33వ వార్డులో గల మార్కెట్ అభివృద్ధికి పోరాటాలు చేశామని భవిష్యత్తులో ఇంకా మరిన్ని వ్యాపారస్తుల కోసం ప్రజల కోసం పోరాటాలు నిర్వహిస్తామని అదే విధంగా గాంధీ పార్క్ అభివృద్ధికి, అంబేద్కర్ భవన్ అభివృద్ధికి కృషి చేస్తానని ముఖ్యంగా ఓసి క్లబ్ ప్రభుత్వం మున్సిపాలిటీ స్వాధీనం చేసుకొని బహుళ ప్రయోజనాల కోసం ఉపయోగపడే విధంగా తన వంతు కృషి చేస్తానని ఎల్లవేళలా 33వ వార్డు, పట్టణ ప్రజలకు అందుబాటులో టు ఉద్యమిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూరగాయల మార్కెట్ వ్యాపారుల నేతలు ఈసగాని కుమార్, మేదరమెట్ల వెంకట్రావు, చీకటి తిరుమలేష్, రాంబాబు, శ్రీను, పెరుగు కుమార్, నీలం వెంకటేశ్వర్లు, పడిదెల కవిత, బిక్కి సాయి, యూసుఫ్, జమేల్ పాల్గొన్నారు.

# రైతు వేదికలో విత్తన మేళా

**: జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్**



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 27 నుండి 29 వ తేదీ వరకు జిల్లాలోని 12 రైతు వేదికల్లో విత్తన మేళా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం వలన వర్షపాతం లోటు ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించిందని తెలిపారు. ఈ నేపథ్యంలో తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించడం ఈ విత్తన మేళా యొక్క ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. తక్కువ నీరు ఎక్కువ లాభం ప్రత్యామ్నాయ పంటలు సాగుచేయాలని సూచించారు. రైతులు సాంప్రదాయ వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేస్తే వర్షాభావ పరిస్థితుల్లోనూ నష్టపోకుండా ఆర్థికంగా లాభపడవచ్చని సూచించారు. మేళాలో అందుబాటులో ఉండే నాణ్యమైన విత్తనాలు కంది, పెసర, మినుము, మొక్కజొన్న, కూరగాయల విత్తనాలు విత్తన మేళాలు నిర్వహించే 21 రైతు వేదికలు అల్లాదుర్గ్ , రేగోడు , శంకరంపేట(A), టేక్మాల్ , కౌడిపల్లి , చిల్పిచేడ్, కుల్చారం , వెల్దుర్తి, మాసాయిపేట , నర్సాపూర్ ,శివంపేట్, మనోహరాబాద్, తూప్రాన్ , మెదక్ , హవేలీఘన్పూర్ , పాపన్నపేట్ , శంకరంపేట ఆర్ , చేగుంట , నర్సింగ్ , నిజాంపేట , రామయంపేట మండల క్లస్టర్ లలో వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయదలచిన రైతులు తమ సమీప రైతు వేదికలను సందర్శించి, అక్కడ అందుబాటులో ఉండే వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు సరైన విత్తనాలను పొందాలని సూచించారు. వ్యవసాయ శాఖ పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించదానికి అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రైతులందరూ తేదీలు గుర్తుంచుకుని సమీప రైతు వేదికల్లో నిర్వహించే విత్తన మేళాలకు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇట్టి కార్యక్రమాలకు ప్రజా ప్రతినిదులను ఆహ్వానించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.

# కుషాయిగూడలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పరిశీలించిన మందుముల పరమేశ్వర్ రెడ్డి



ప్రజాస్ఫూర్తి, కాప్రా : కుషాయిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సాయినగర్ కాలనీలో నిర్వహించిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్ ) కార్యక్రమాన్ని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక బీఎల్ఓలతో కలిసి ఓటరు నమోదు, సవరణలు, చిరునామా మార్పులు, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను సమీక్షించారు. అనంతరం కుషాయిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కౌకుట్ల ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో ఓటర్లకు అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, అవసరమైన సవరణలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కౌకుట్ల ప్రకాశ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ శ్రీ సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి గారు, కోఆర్డినేటర్ శ్రీ సీతారాం రెడ్డి,కాసుల పోచయ్య గౌడ్ గారు,సింగి రెడ్డి వెంకట రెడ్డి (చర్లపల్లి డివిజన్ మాజీ అధ్యక్షులు), కాసుల సతీష్ గౌడ్,సుజిత్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, హీరా లాల్ నాయక్, క్రాంతి కుమార్, అనిల్ యాదవ్, వినోద్, శ్యామ్, రాకేష్.మహిళా కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు నీరజ రెడ్డి, రమా రెడ్డి, అరుణ నాయక్, వరలక్ష్మీ, గిరిజ.యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ చరణ్ చారి, జనరల్ సెక్రటరీ సాకేత్ గౌడ్, ఈశ్వర్, రాకేష్, గని, గద్దల వంశీ తదితరులు పాల్గొన్నారు.అలాగే సాయి నగర్ కాలనీ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్‌లో
# ఐటిడిఏ భద్రాచలం జట్టు ఘన విజయం



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం:భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ ఆధ్వర్యంలోని ఐటిడిఏ భద్రాచలం క్రికెట్ జట్టు, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కొత్తగూడెం జట్టుతో ఆదివారం నిర్వహించిన స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్‌లో అద్భుత విజయాన్ని నమోదు చేసింది. మ్యాచ్‌కు ముందు సింగరేణి జీఎం పాలడుగు శ్రీనివాస్, అసిస్టెంట్ మేనేజర్ కె. శ్రవణ్, అసిస్టెంట్ మేనేజర్ పెయ్యల శ్రీకాంత్, అసిస్టెంట్ మేనేజర్ దుర్గాప్రసాద్, ఐటీడీఏ పీవో రాహుల్‌కు ఘన స్వాగతం పలికారు. మొదట బ్యాటింగ్ చేసిన సింగరేణి కొత్తగూడెం జట్టు నిర్ణీత 18 ఓవర్లలో 133 పరుగులు చేసింది. ఆ జట్టులో బీజీఎం పాలడుగు శ్రీనివాస్ 40 పరుగులతో అత్యధిక స్కోరు నమోదు చేశారు. ఐటిడిఏ భద్రాచలం జట్టు బౌలర్లలో రాహుల్ 2, సురేష్ 4 వికెట్లు తీసి ప్రత్యర్థి జట్టును తక్కువ స్కోరుకే పరిమితం చేశారు. 134 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన ఐటిడిఏ భద్రాచలం జట్టు, 5 వికెట్లు మాత్రమే కోల్పోయి విజయలక్ష్యాన్ని ఛేదించింది. జట్టు విజయంలో రాహుల్ 42 పరుగులతో రాణించి జట్టుకు విజయాన్ని అందించారు. సింగరేణి జట్టులోని దుర్గాప్రసాద్ 3 వికెట్లు తీశారు. ఈ సందర్భంగా ఇరు జట్ల క్రీడాకారులు పరస్పరం అభినందనలు తెలుపుకుంటూ క్రీడా స్ఫూర్తిని చాటారు. ఇలాంటి స్నేహపూర్వక మ్యాచ్‌లు పరస్పర సహకారం, స్నేహబంధాన్ని మరింత బలోపేతం చేస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.

# నిష్పక్షపాతంగా న్యాయం జరగాలి

*** హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మాధవీదేవి**



ప్రజలకు న్యాయసేవలు మరింత చేరువ కావాలని, నిష్పక్షపాతంగా న్యాయం జరగాలని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మాధవీదేవి పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్ పట్టణంలో ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ నూతన కోర్టును హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ లక్ష్మీనారాయణ అలిశెట్టి, జస్టిస్ ప్రవీణ్‌కుమార్‌లతో కలిసి ఆమె ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జస్టిస్ మాధవీదేవి మాట్లాడుతూ.. భీమ్‌గల్‌లో కోర్టు ఏర్పాటుకు స్థానిక వాసి జస్టిస్ ప్రవీణ్‌కుమార్ కృషి చేశారన్నారు. జస్టిస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రతి న్యాయవాది బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. కోర్టు భవనానికి స్థలాన్ని కేటాయించి శాశ్వత నిర్మాణం చేపట్టాలని అదనపు కలెక్టర్ భుజంగరావుకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా న్యాయమూర్తి భారతలక్ష్మి, ఆర్మూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రవీణ్ చందర్, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు హన్మంత్‌రెడ్డి, పరిపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మల్లఖంబ్ అసోసియన్ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన డాక్టర్ ఉజ్జిని మంజుల




చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: తెలంగాణ మల్లఖంబ్ అసోసియన్ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన డాక్టర్ ఉజ్జిని మంజుల చౌటుప్పల్ కు చెందిన ట్రినిటీ హై స్కూల్ డైరెక్టర్ కం ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ మల్లఖంబ్ అసోసియేషన్ జనరల్ బాడీ హైదరాబాద్ లో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా అన్ని జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు హాజరయ్యారు. ఈ సమావేశంలో తెలంగాణ మల్లఖంబ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా డాక్టర్ ఉజ్జిని మంజుల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా కే వి బి కృష్ణ రావును చీఫ్ పాట్నర్ గా ఎన్నిక చేశారు. వీరికి తెలంగాణ మల్లఖంబ్ అసోసియేషన్ అధ్యక్షుడు ముఖేష్ దేశ్ముఖ్ నియామకపు ఉత్తర్వులను అందజేశారు. అనంతరం డాక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మల్లఖంబ్ క్రీడ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. అలాగే తన ఎన్నికకు సహకరించిన అన్ని జిల్లాల అధ్యక్షులకు కృతజ్ఞత తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మల్లఖంబ్ అసోసియేషన్ మెంబర్స్, అన్ని జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి యువకుల పోరాట ఫలితమే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా




ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:విద్యార్థి యువకుల పోరాట ఫలితమే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అని పివైఎల్ జిల్లా అధ్యక్షులు నల్గొండ నాగయ్య అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్ స్టాండ్ వద్ద నీట్ లికేజి పై స్పందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థి, యువజన ఉద్యమానికి జేజేలు పలికారు. నరేంద్ర మోడి ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, విద్యార్థులు, యువకుల పై, పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. మోడి విద్యార్థులకి క్షమాపణలు చెప్పాలని,బాధిత కుంటుబాలకి కోటి రూపాయలు ఎక్స్ గ్రెసియా ఇవ్వాలిని అన్నారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ నాయకులు పోలేబోయిన కిరణ్, రాష్ట్ర నాయకులు బండి రవి, దండి ప్రవీణ్, పెద్దిటీ అశోక్ రెడ్డి, జేజేరాల సాయి తదితరులు పాల్గొన్నారు.

# మోదీ నాయకత్వాన్ని అస్థిరపరిచే ప్రయత్నం

**: డీకే అరుణ**



హైదరాబాద్: ఆప్ పార్టీ కోసం పని చేసే ఓ వ్యక్తి.. మోదీ నాయకత్వాన్ని అస్థిరపరిచే ప్రయత్నం చేశారని భాజపా ఎంపీ డీకే అరుణ ఆరోపించారు. నీట్ పేపరు లీక్ కాగానే వెంటనే దాన్ని రద్దు చేసి, తక్కువ సమయంలోనే తిరిగి పరీక్షను నిర్వహించి పొరపాటును సరిదిద్దుకున్నామని వెల్లడించారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడారు. ''భారాస ప్రభుత్వ హయాంలో గ్రూప్ పరీక్ష పేపర్ లీక్, ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో పదో తరగతి పేపర్ లీక్ అయ్యాయి. అప్పుడు ఎవరైనా రాజీనామా చేశారా? మోదీని, దేశ కీర్తిని అపహాస్యం చేసేందుకే కొందరు ప్రయత్నం చేస్తున్నారు. రాహుల్‌గాంధీ ప్రతిపక్ష నేతగా ఏ ఒక్క విషయంపైనా పార్లమెంట్‌లో చర్చించడానికి సిద్ధంగా లేరు. కాని, నల్లదుస్తులు ధరించి రోడ్డుపై ధర్నాలు చేస్తున్నారు'' అని విమర్శించారు.

# లయన్స్ ఇంటర్నేషనల్ లో 320 బి డిస్ట్రిక్ట్ సేవలు అభినందనీయం

- బాధ్యతలు చేపట్టిన 320 బి జిల్లా నూతన కమిటీ
- అధ్యక్షులు శైలజా నాయర్
- ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గా అవంతి రెడ్డి
- సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గా చల్లా శ్రీనివాస్ రెడ్డి

(ప్రజాస్ఫూర్తి, హైదరాబాద్) : లయన్స్ ఇంటర్నేషనల్ లో 320 బి డిస్ట్రిక్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అన్ని క్లబ్ లకు ఆదర్శంగా ఉంటాయని పి ఐ డి లయన్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు అన్నారు. 320 బి డిస్ట్రిక్ట్ 11వ క్యాబినెట్ ఇన్స్టాలేషన్ కార్యక్రమం కొంపల్లి లోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా 320 బి నూతన గవర్నర్ శైలజ నాయర్, ఫస్ట్ వాయిస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గా అవంతి రెడ్డి, సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ చల్లా శ్రీనివాస్ రెడ్డి లతో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పి ఐ డి లయన్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు మాట్లాడుతూ జిల్లా గవర్నర్ గా బాధ్యతలు చేపట్టిన శైలజ నాయర్ పట్టుదలతో పని చేసే వ్యక్తిత్వం గల వారిని అన్నారు. ఆమె మార్గదర్శకంలో జిల్లాలోని క్లబ్బులు మరింత చురుకుగా సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నేత్రదానం ఆవిష్కతను గుర్తు చేస్తూ ప్రత్యేక పోస్టర్ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఇన్స్టలేషన్ చైర్మన్ హాలోక్ కుమార్ జ, డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్లు సెల్వ సాయిరాంరాజు, రాజేంద్రప్రసాద్, ఎస్ ఎన్ రెడ్డి, దీపక్ భట్టాచార్య, విద్యాసాగర్ రావు, విజయ్ కుమార్ శెట్టి, మోహన్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ హేమల్ కన్విద్ తదితరులు పాల్గొన్నారు.






## వైద్యుల నిర్వాకం.. ఒక కాలుకు బదులు మరో కాలికి సర్జరీ



కాలికి కణితి అయ్యిందని నాలుగేళ్ల బాలుడిని ఆస్పత్రిలో చేరిస్తే.. వైద్యులు ఒక కాలుకు బదులు మరో కాలికి శస్త్రచికిత్స చేసిన నిర్వాకమిది. ఈ సంఘటన హరియాణాలోని నూహ్ జిల్లాలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. ఆరిఫ్ అనే వ్యక్తి తన కుమారుడి కాలికి కణితి అయ్యిందని ఈనెల 20న నల్హార్‌లోని ప్రభుత్వ మెడికల్ కళాశాలకు తీసుకెళ్లాడు. పరీక్షించిన వైద్యుడు అల్ట్రాసౌండ్ పరీక్ష చేసి ఎడమ కాలికి తప్పనిసరిగా సర్జరీ అవసరమని చెప్పాడు. దీంతో బాలుడిని ఆసుపత్రిలో చేర్పించారు. ఈ క్రమంలో బాలుడికి శస్త్ర చికిత్స నిర్వహించారు. అనంతరం ఆపరేషన్ థియేటర్ నుంచి వీల్ చైర్‌లో బయటకి తీసుకొస్తుండగా ఎడమ కాలుకు బదులు కుడి కాలికి శస్త్ర చేసిన విషయాన్ని చిన్నారి తండ్రి గుర్తించాడు. ఈ విషయం వైద్యులకు చెప్పగా ఈసారి సమస్య ఉన్న ఎడమ కాలుకు శస్త్ర చికిత్స చేశారు. ఇదే విషయమై వైద్యుడిని ప్రశ్నించగా.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తాము సరిచేస్తామని చెప్పినట్లు చిన్నారి తండ్రి వాపోయాడు. ఈ ఘటనపై ఆరిఫ్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాడు. దీంతో నలుగురు వైద్యులతో కమిటీ వేశామని, దర్యాప్తు చేస్తున్నట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది. నివేదక వచ్చాక చర్యలు తీసుకుంటామని వెల్లడించింది.

## సామాన్యులను కార్యాలయాల చుట్టూ తిప్పించుకోకండి..

**నిర్మలా సీతారామన్**

ఆదాయపు పన్ను శాఖ అధికారులు సామాన్యుల ప్రయోజనాల కోసం పనిచేయాలని, ప్రతి చిన్న పనికి వారిని కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ హితబోధ చేశారు. అధికారులు తమ విధుల్లో పూర్తి సామర్థ్యంతో, నిజాయతీగా పనిచేయాలని సూచించారు. అదే సమయంలో ప్రభుత్వ శాఖల



నిర్లక్ష్య వైఖరి పట్ల ఆమె అసంతృప్తి

వ్యక్తం చేశారు. ముంబయిలో కొత్త 'ఆయ్‌కార్ సింధు' భవనాన్ని నిర్మలా సీతారామన్ ఆదివారం ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఐటీ అధికారులను ఉద్దేశించి ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదాయపు పన్ను శాఖ ప్రభుత్వ ఏజెన్సీనే అయినప్పటికీ ఈ ప్రాజెక్ట్ అనుమతుల కోసం ఆ శాఖ పడిన ఇబ్బందికర పరిస్థితుల గురించి ఆమె గుర్తుచేశారు. ఒక ప్రభుత్వ సంస్థే ఇలా ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటే సామాన్యుల పరిస్థితి ఏంటని ఆమె ప్రశ్నించారు. సామాన్యులను కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవద్దని, వారి తరఫున అధికారులే చొరవ తీసుకోవాలని సూచించారు. అలాగని నిబంధనలను ఉల్లంఘించాలని చెప్పడం లేదన్నారు. వారు పొందాలనుకున్న సర్వీసులను జాప్యం లేకుండా అందించాలన్నారు. ఈ దేశంలో సామాన్యులు తమ న్యాయపరమైన హక్కులను పొందడానికి కష్టపడాల్సివస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

## ప్రధాన్‌కు.. భాజపా మహిళా ఎంపీ మద్దతిస్తే.. ఆమె కుమార్తె విద్యార్థులకు జైకొట్టింది!

కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో విద్యార్థుల ఆందోళనలకు ముగింపు పడినప్పటికీ.. ఇందుకు సంబంధించి సోషల్ మీడియాలో చర్చ కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలో ఒడిశాకు చెందిన భాజపా ఎంపీ అపరాజితా సారంగి కుమార్తె అర్చితా సచిన్ రహర్ మాత్రం ప్రధాన్ రాజీనామాతో సంబరాలు చేసుకోవడం గమనార్హం. తన కుటుంబం ధర్మేంద్ర ప్రధాన్‌కు అండగా ఉంటే.. తన మద్దతు మాత్రం విద్యార్థులకేనంటూ ఆమె పెట్టిన పోస్టులు వైరల్‌గా మారాయి. అయితే, కొన్ని గంటల్లోనే ఆమె సోషల్ మీడియా ఖాతాలు కనిపించకుండా పోవడం గమనార్హం. నీట్ పేపర్ లీక్‌పై విద్యార్థులు చేపట్టిన భారీ నిరసనలతో ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారంటూ అర్చితా పోస్టు చేయడం కాషాయ



పార్టీ నేతల్లో అసంతృప్తికి కారణమైంది. దీనిపై ప్రధాన్ కార్యాలయం నుంచి ఓ విజ్ఞప్తి వచ్చిందని, దీంతో ఆ పోస్టును తొలగించాలని ఎంపీ తన కుమార్తెను కోరినట్లు సమాచారం. అయితే, అర్చితా మాత్రం అందుకు నిరాకరించినట్లు తెలిసింది. ఇదే విషయాన్ని చెబుతూ మరో పోస్టు చేసిన ఎంపీ కుమార్తె.. ఎట్టిపరిస్థితుల్లో దానిని తొలగించనని స్పష్టం చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే ఎంపీ అపరాజిత స్పందిస్తూ.. నైతిక బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం గొప్ప విషయమని, అత్యంత క్లిష్ట సమయంలో ఆయనకు అండగా నిలుస్తానని పేర్కొంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు. సొంత అభిప్రాయాలను స్వేచ్ఛగా వెల్లడించే హక్కు ప్రతిఒక్కరికీ ఉంటుందని, జెన్ జీ తరానికి చెందిన అర్చితకు తన మనసులో మాట చెప్పే హక్కు ఉందని ఎంపీ ప్రతినిధి ఓ వార్తా సంస్థతో పేర్కొన్నారు. ఇదిలాఉంటే, అంతకుముందు అస్సాం మంత్రి కేశవ్ మహంతా కుమార్తె దిల్లీలో జరిగిన విద్యార్థి ఆందోళనల్లో పాల్గొనడం చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే.

## విషాదం.. శ్రీరాంసాగర్ జలాశయంలో ఈతకు దిగి ముగ్గురి మృతి

బాల్కొండ: నిజామాబాద్ జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. శ్రీరాంసాగర్ జలాశయం (ఎస్సారెస్పీ)లో ఈతకు దిగి ముగ్గురు మృతిచెందారు. ముప్కాల్ వద్ద ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్‌లో ఈతకు దిగిన నలుగురిలో ముగ్గురు చనిపోగా, ఒకరు గల్లంతయ్యారు. మృతులను షేక్ ఖలీం (24), నజావత్ (24), ఫర్హాన్ (17)గా గుర్తించారు. గల్లంతైన అజీమ్ కోసం గాలింపు కొనసాగుతోంది.



మృతుల్లో షేక్ ఖలీం, నజావత్ నిజామాబాద్‌లోని ఆటోనగర్‌కు చెందినవారు. ఫర్హాన్‌ను మహారాష్ట్రలోని హిమాయత్‌నగర్‌కు చెందిన బాలుడిగా గుర్తించారు. ఘటనాస్థలాన్ని సీపీ సాయిచైతన్య, ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, ఆర్మూర్ రూరల్ సీఐ జాన్‌రెడ్డి పరిశీలించారు.

## ఇకపై ఏ ఎన్నికల్లో పోటీచేయను: సిద్ధరామయ్య

తాను 2028 అసెంబ్లీ ఎన్నికలతో పాటు ఇకపై ఏ ఇతర ఎన్నికల్లోనూ పోటీ చేయబోనని కర్ణాటక మాజీ సీఎం, కాంగ్రెస్ సీనియర్ నేత సిద్ధరామయ్య ప్రకటించారు. రాజకీయ రంగం అవినీతిమయంగా మారిపోయిందని.. తనకూ వయసు పైబడటం, అనారోగ్య కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం తనకు 79ఏళ్లని.. తన పదవీకాలం ఇంకా ఏడాదిన్నర పాటు ఉందని పేర్కొన్నారు. అప్పటికి తన వయసు 8182 ఏళ్లకు చేరుకుంటుందన్నారు. ఆరోగ్యం బాగాలేకపోవడం వల్ల మునుపటిలా అదే ఉత్సాహంతో పనిచేయడం ఇక సాధ్యం కాదని వెల్లడించారు. అయితే ప్రజా జీవితంలో చురుకుగా ఉంటూ ప్రజల తరఫున గళం మాత్రం వినిపిస్తూనే ఉంటానని పేర్కొన్నారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేశారు. 2028 నాటికి తన రాజకీయ ప్రస్థానం 50ఏళ్లకు చేరుకుంటుందని సిద్ధరామయ్య తెలిపారు. 1978లో తాలూకా బోర్డు సభ్యుడిగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించానని.. దశాబ్దాల కాలంలో ఎన్నో విజయాలు, ఓటములు చవిచూశానని పేర్కొన్నారు. ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో తాను నమ్మిన సూత్రాలకు విరుద్ధంగా ఎప్పుడూ ప్రవర్తించలేదన్నారు. గతంలో తాను ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు నియోజకవర్గ ప్రజలే స్వచ్ఛందంగా డబ్బు సమకూర్చేవారని సిద్ధరామయ్య తెలిపారు. కానీ ఇప్పుడు పరిస్థితి



మారిపోయిందని.. ఎన్నికల్లో పోటీ చేయాలంటే ప్రజలకు డబ్బు పంచాల్సిన దుస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు మద్దతుగా నిలిచిన కర్ణాటక ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కొన్ని నెలల క్రితం సిద్ధరామయ్య స్వచ్ఛందంగా కర్ణాటక సీఎం పదవి నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే. అనంతరం ఆయనను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సభ్యుడిగా నియమిస్తున్నట్లు పార్టీ ప్రకటించింది. ప్రస్తుతం డీకే శివకుమార్ కర్ణాటక ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

## మరో ధర్మేంద్ర ప్రధాన్‌గా ఉత్తమ్, తుమ్మల



**: బీఆర్ఎస్ నేత జీవన్‌రెడ్డి**

రాయికల్: వ్యవసాయానికి విద్యుత్తు కోతలు, నీటి సరఫరాలో నిర్లక్ష్యంతో మంత్రులు ఉత్తమ్, తుమ్మల తెలంగాణలో మరో ధర్మేంద్ర ప్రధాన్‌లు కావడం ఖాయమని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్‌రెడ్డి విమర్శించారు. జగిత్యాల జిల్లా రాయికల్‌లో ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. కన్నెపల్లి నీళ్లతో రాష్ట్రంలో కరవు మాయం చేయొచ్చని.. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కన్నెపల్లి పంపుహౌస్‌ను పరిశీలించి దిగువన రూ.10 కోట్లతో కాఫర్ డ్యాం నిర్మించి నీటిని ఎత్తిపోయాలన్నారు. ఆరుతడి పంటలను వేయాలని ప్రభుత్వం సూచించడం విడ్డూరమన్నారు. నీటి కొరత, విద్యుత్తు కోతలు ఇలాగే కొనసాగితే రైతుల ఉద్యమం తప్పదన్నారు.

## మీరాబాయి గెలుపు.. క్రీడాకారులకు స్ఫూర్తి



**: కేంద్ర మంత్రి బండి సంజయ్**

హైదరాబాద్: కామన్వెల్త్ క్రీడల్లో భారత్‌కు తొలి స్వర్ణం అందించిన మీరాబాయి చానుకు ఆదివారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అభినందనలు తెలిపారు. మీరాబాయి చాను విజయం దేశానికి గర్వకారణమని, యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తుందని కేంద్రమంత్రి ఆదివారం ఒక ప్రకటనలో కొనియాడారు. మహిళల వెయిట్ లిఫ్టింగ్ 48 కేజీల విభాగంలో చాను 190 కేజీల బరువును ఎత్తి స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకుంది. కామన్వెల్త్ క్రీడల్లో మీరాబాయి చాను వరుసగా మూడోసారి గోల్డ్ మెడల్ సాధించడం ఆమె అసాధారణ ప్రతిభకు నిదర్శనమని రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. భవిష్యత్తులో అంతర్జాతీయ వేదికల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## నల్ల సముద్ర ఓడరేవుల్లో పనికి వెళ్లే ముందు జాగ్రత్తలు తీసుకోండి: కేంద్రం అడ్వైజరీ

అంతర్జాతీయ వాణిజ్యనౌకల్లో పనిచేసే భారత నావికులకు కేంద్ర విదేశాంగ శాఖ అడ్వైజరీ జారీ చేసింది. నల్ల సముద్ర ప్రాంతంలో పనిచేస్తున్న లేదా దాని ద్వారా ప్రయాణిస్తున్న వాణిజ్య నౌకలలో ఉద్యోగాలకు అంగీకరించే ముందు పలు జాగ్రతలు తీసుకోవాలని సూచించింది. ఈ సముద్ర మార్గంలో పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని పేర్కొంది. వాణిజ్య నౌకలపై తరచూ క్షిపణి.. డ్రోన్ దాడులు జరుగుతున్నాయని తెలిపింది. తాజాగా ఉక్రెయిన్‌లోని ఒడెసా తీరంలో భారత నావికులతో ప్రయాణిస్తున్న వాణిజ్య నౌకపై దాడి నేపథ్యంలో ఈ హెచ్చరికలు చేసింది. ఈ దాడిలో ఇద్దరు భారతీయులు గల్లంతయినట్టు సమాచారం. మరో ఇద్దరు భారతీయులు క్షేమంగా ఉన్నట్టు తెలుస్తోంది.



నల్లసముద్ర మార్గాల్లో దాడుల వల్ల ఏప్రిల్ 2026 నుంచి ఇప్పటికే ఐదుగురు భారత పౌరులు ప్రాణాలు కోల్పోయారని విదేశాంగ శాఖ వెల్లడించింది.

నల్ల సముద్రం.. దానిని ఆనుకుని ఉన్న ఓడరేవుల్లో విధులను అంగీకరించే ముందు ప్రమాదాలను జాగ్రత్తగా అంచనా వేయాలని నావికుల కు సూచించింది. నౌకామార్గాలు, భద్రతా ఏర్పాట్లు, బీమా సౌకర్యం, అత్యవసర విధానాలు, ఉద్యోగ నిబంధనలను సరిచూసుకోవాలని పేర్కొంది. ప్రయాణ వివరాలను ఎప్పటికప్పుడు కుటుంబ సభ్యులకు తెలియజేస్తూ..వారితో సంప్రదింపులు జరపాలని కోరింది. సముద్రయాన అధికారులు జారీ చేసిన భద్రతా మార్గదర్శకాలను పాటించాలని కోరింది. అంతర్జాతీయ సముద్ర జలాల్లో ఉన్న సమయంలో ఏదైనా సహాయం అవసరమైతే అత్యవసర నంబర్ల ద్వారా ఆ ప్రాంతంలోని భారత రాయబార కార్యాలయంతో సంప్రదింపులు జరపాలని పేర్కొంది.

# ఈ జంతువులు ఇంట్లో పెరుగుతాయి..!



చిట్టి కుందేలు, బుల్లి ఏనుగు, చిన్ని ఎలుగుబంటి... జూలో ఉండాల్సిన జంతువుల జాబితాను చదువుతున్నట్లు ఉంది కదా! కానీ ఇవన్నీ ఇంట్లో మొక్కల్ని పెంచుకునే 'కోకో కాయిర్ ప్లాంటర్ పాట్స్'. ఈ రోజుల్లో ప్రతి వస్తువూ పర్యావరణహితంగా ఉండాలనుకునే ఇంటీరియర్ ప్రేమికులకోసం ప్రత్యేకంగా వీటిని చేతితో తయారుచేస్తున్నారు తయారీదారులు. ముందు లోపల చిన్న మట్టి కుండీని పెడతారు. తర్వాత కొబ్బరి పీచుని కావాల్సిన ఆకృతిలో మలిచి చింతగింజల గ్లూతో అతికించి, సహజ రంగులు వేసి ఈ ఎకో ఫ్రెండ్లీ పాట్స్‌ని తయారుచేస్తారు. ప్లాస్టిక్ పాట్స్‌కి ప్రత్యామ్నాయంగా వీటిని ఇండోర్, బాల్కనీ, కిచెన్ గార్డెన్, ఆఫీస్ డెస్క్‌ల్లోనూ ఉపయోగించుకోవచ్చు. మొక్కలకు నీటిని పోసినప్పుడు టేబుల్‌పై పడకుండా పీల్చుకోవడంతోపాటు మొక్క ఆరోగ్యంగా ఎదిగేందుకు తోడ్పడతాయి. వేర్లకు సహజంగా గాలి సరఫరా అయ్యేలా చేయడంతోపాటు మట్టి తేమను కోల్పోకుండా కాపాడతాయి. మరి ఆత్మీయుల పుట్టినరోజు, పెళ్లిరోజులకు బహుమతిగా ఇచ్చేయండి.







## మీరూ ఇలాంటి అమ్మాయేనా?



**కొంతమంది అమ్మాయిలు తమలో ఆత్మవిశ్వాసం లోపించిందని.. ఫలితంగా తామేమీ సాధించలేకపోతున్నామని.. ఏ పని చేయాలన్నా ఇతరులపై ఆధారపడాల్సి వస్తోందని బాధపడుతుంటారు. అలాంటి వారు ఆత్మవిశ్వాసం మెండుగా ఉండే వారిలో ఎలాంటి లక్షణాలుంటాయో తెలుసుకోగలిగితే.. వారి నుంచి స్ఫూర్తి పొందచ్చని చెబుతున్నారు నిపుణులు.**

### సొంతంగా నిర్ణయాలు..

అమ్మాయిలు ఏం చదవాలి.. ఎక్కడ చదవాలి.. ఎలాంటి ఉద్యోగం చేయాలి.. మొదలైన అంశాల్లో కొన్ని కుటుంబాల్లో ఇప్పటికీ తుది నిర్ణయం పెద్దలదే అవుతుంటుంది. వారిది చిన్న వయసు కావడం వల్ల వారికేమీ తెలీదనే భావన కూడా ఇందుకు ఓ కారణం కావచ్చు. అయితే ఆత్మవిశ్వాసం ఉన్న అమ్మాయిల్లో తాము ఏం చేయాలో వారే నిర్ణయం తీసుకొనే సామర్థ్యం ఉంటుందట. అలాగని ఇతరుల అభిప్రాయాలకు విలువ ఇవ్వరని కాదు. ఎదుటివారి భావాలను గౌరవిస్తూనే.. తమ వాణిని బలంగా వినిపించే ప్రయత్నం చేస్తుంటారు. అలాగే తాము తీసుకొన్న నిర్ణయం సరైనదేనా? కాదా? అని ఆలోచించుకోవడంతో పాటు.. దానివల్ల జరిగే మంచిచెడులను కచ్చితంగా బేరీజు వేసుకోగలుగుతారు. ఫలితంగా తమ లక్ష్యం వైపు ప్రోత్సహించేలా కుటుంబ సభ్యులు, స్నేహితులనూ వీరు ఒప్పించగలుగుతారని నిపుణులు చెబుతున్నారు.

### 'నో' చెప్పడం తెలుసు..!

ఎవరైనా మనకు ఏదైనా పని అప్పగించినప్పుడు కొన్ని సందర్భాల్లో ఇష్టం లేకపోయినా.. మొహమాటానికి పోయి ఆ పనిని పూర్తి చేయాల్సి వస్తుంది. అలాంటి సందర్భాల్లో మేం ఈ పని చేయలేమని ధైర్యంగా చెప్పలేకపోతాం. కానీ ఆత్మవిశ్వాసం మెండుగా ఉండే ఈ తరం అమ్మాయిలు తమకు నచ్చని పనులు 'చెయ్యం' అని చెప్పడానికి ఏమాత్రం వెనుకాడరట! అలాగే ఆ పనిని తాము ఎందుకు చేయమంటున్నారో దానికి గల కారణాలను సైతం వారు చెప్పడానికి మొహమాటపడరట!

### అసూయ ఉండదు..

ఇతరులు తమకంటే కొన్ని విషయాల్లో మెరుగ్గా ఉన్నా లేదా వారు చేస్తున్న పనిలో విజయం సాధించినా వారిని చూసి అసూయపడే వారు చాలామందే ఉంటారు. కానీ ఆత్మవిశ్వాసం ఉన్న వారు ఇతరులను చూసి ఇలా అసూయపడరట. తమ పనేదో తాము చూసుకొని ముందుకు సాగుతుంటారే తప్ప.. ఇతరుల గురించి ప్రతిదీ పట్టించుకోవాలన్న ఆసక్తి వారికుండదు. ఫలితంగా తాము చేస్తున్న పని పైనే పూర్తి శ్రద్ధ పెట్టి, సాధించాలనుకొన్న లక్ష్యాల్ని చేరుకోగలుగుతారు. అంతేకాదు.. అవసరంలో ఉన్న వారికి సహాయం చేయడానికీ వీరు వెనకాడరట. అలాగే ఇతరులను ప్రోత్సహించడంలోనూ వీరు ముందుంటారు అంటున్నారు నిపుణులు. మరి మీరూ అంతేనా?

## మైదాకు బదులుగా ఇవి..!

**మైదా పిండి.. మనం తీసుకునే ఆహారంలో ఎక్కువగా కనిపించే పదార్థం. బ్రెడ్, సమోసాలు, కేకులు, బిస్కట్లు, బోండాలు.. ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఆహార పదార్థాల్లో మైదా కనిపిస్తుంటుంది. అయితే ఈ పిండిలో శరీరానికి కావాల్సిన పోషకాలు తక్కువ మోతాదులో ఉంటాయి. అలాగే రక్తంలోని చక్కెర స్థాయులను అమాంతం పెంచేస్తుంది. అయితే రుచిగా ఉంటుందనో, తేలిగ్గా వంట పూర్తవుతుందనో చాలామంది ఈ పిండిని వినియోగిస్తుంటారు. ఈ క్రమంలో మైదాకు బదులుగా కొన్ని పిండి పదార్థాలను ఆహారంలో చేర్చుకోవచ్చంటున్నారు నిపుణులు. ఫలితంగా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చంటున్నారు.**




### రాగి పిండి

ఇటీవలి కాలంలో ఆరోగ్యానికి సంబంధించి జాగ్రత్తలు తీసుకునేవారి సంఖ్య పెరుగుతోంది. ఇందులో భాగంగా చిరుధాన్యాలకు అధిక ప్రాధాన్యమిస్తున్నారు. ఇందులో రాగులు ముందు వరుసలో ఉంటాయి. రాగుల్లో క్యాల్షియం, ఐరన్‌తో పాటు అమైనో అమ్లాలు అధికంగా ఉంటాయి. ఇవన్నీ ఆరోగ్యానికి మేలు చేసేవే. రాగి పిండితో రోటీల దగ్గర్నుంచీ లడ్డూల వరకు పలు వంటకాలు చేసుకోవచ్చు. అంతేకాదు.. మైదా పిండి లాగా సాగే గుణం కూడా దీనికి ఉండదు. ఇందులోని క్యాల్షియం ఎముకల దృఢత్వానికి ఉపయోగపడుతుంది. పిల్లల దగ్గర్నుంచీ పెద్దల వరకు ప్రతి ఒక్కరూ నిస్సంకోచంగా రాగి పిండిని తీసుకోవచ్చంటున్నారు నిపుణులు.

### ఓట్స్ పిండి

బరువు తగ్గాలనుకునే వారు చాలామంది ఓట్స్‌ని ఆహారంలో భాగం చేసుకుంటారు. ఇందులో కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. మాంసకృత్తులు, పీచు అధిక మొత్తంలో ఉంటాయి. పీచు వల్ల తిన్న వెంటనే కడుపు నిండిన భావన కలుగుతుంది. అలాగే శరీరానికి కావాల్సిన ఇతర పోషకాలు కూడా ఇందులో మెండుగా ఉంటాయి. ఈ క్రమంలోనే మైదాకు బదులుగా ఓట్స్ పిండిని కూడా ఆహారంలో భాగం చేసుకోవచ్చంటున్నారు నిపుణులు. ఓట్స్ పిండితో ప్యాన్‌కేక్స్, రోటీలు, కుకీస్, మఫిన్స్‌తో పాటు మసాలా వడలు.. మొదలైనవి కూడా చేసుకోవచ్చు.



### జొన్న పిండి

జొన్నల్లో శరీరానికి కావాల్సిన పోషకాలు అధికంగా ఉంటాయి. ఒకప్పుడు వీటిని ప్రధాన ఆహారంగా తీసుకునేవారు. బియ్యం వినియోగం పెరగడంతో వీటి ప్రాధాన్యం తగ్గింది. అయితే ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకునేవారు జొన్నలకు ఇటీవల కాలంలో అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇది జీర్ణశక్తిని మెరుగుపరచడంతో పాటు శరీర బరువుని అదుపులో పెట్టుకోవడానికి ఉపయోగపడుతుంది. జొన్న పిండితో రొట్టెలతో పాటు దోశలు, ఉప్మా, లడ్డూలు, మఫిన్లు, మురుకులు.. మొదలైనవి కూడా చేసుకోవచ్చు. మైదా పిండికి బదులుగా ఆహారంలో జొన్న పిండిని భాగం చేసుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు పొందచ్చంటున్నారు నిపుణులు.

### గోధుమ పిండి

రిఫైన్డ్ గోధుమల నుంచి మైదా పిండిని తయారు చేస్తారు. ఈ క్రమంలో పలు రసాయనాలనూ కలుపుతారు. అందువల్లే ఇది తెలుపు రంగులో ఉంటుంది. అయితే మైదా కంటే గోధుమ పిండితో చేసిన వంటకాలు మంచివంటున్నారు నిపుణులు. భారతీయ వంటకాల్లో ఎప్పట్నుంచో గోధుమ పిండికి ప్రత్యేక స్థానం ఉంది. ఇందులో ఫైబర్, బి విటమిన్లు.. మొదలైన పోషకాలు ఎక్కువగా ఉంటాయి.







# యశ్‌కి నేను పెద్ద అభిమానిని: రణ్‌బీర్ కపూర్

యశ్‌కి తాను పెద్ద అభిమానినని బాలీవుడ్ అగ్ర కథానాయకుడు రణ్‌బీర్ కపూర్ అన్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన.. 'రామాయణ' లో రావణుడి పాత్రలో యశ్ ఒదిగిపోయిన తీరుపై ప్రశంసలు కురిపించారు. అలాగే, వీరిద్దరి మధ్య వచ్చే కీలకమైన క్లైమాక్స్ సన్నివేశాల షూటింగ్ ఇంకా జరగలేదని వెల్లడించారు. ''రామాయణ' సినిమా చివర్లో రాముడు, రావణుడు ఇద్దరూ ఒకరికొకరు ఎదురుపడే సన్నివేశాలు ఉంటాయి. అవి మేం ఇంకా చిత్రీకరించలేదు. ఎప్పటినుంచో నేను యశ్‌కు చాలా పెద్ద అభిమానిని. రావణుడి పాత్రలో ఆయన ఒదిగిపోయిన తీరు నాకెంతో నచ్చింది. ఇప్పటివరకు మనం చూసిన రావణుడి పాత్రలకు భిన్నంగా యశ్ ఈ పాత్రను పోషిస్తున్నారు. తనదైన స్వాగ్, ఆరా, నిజాయితీతో రావణుడి పాత్రకు ప్రాణం పోశారు. ఇది ఇంతకుముందు రావణుడి పాత్రలా అస్సలు ఉండదు'' అని అన్నారు. ఈ ప్రాజెక్ట్ గురించి యశ్ మాట్లాడుతూ.. ''అద్భుతమైన కథను సరైన విధానంలో ప్రేక్షకులకు చూపించడానికే మా బృందం ప్రయత్నిస్తోంది. సరైన బృందం ఉంటే అన్నీ వాటంతట అవే సర్దుకుంటాయి. మేకప్, లుక్స్, సాంకేతికత పరంగా ఈ సినిమా కోసం మేం ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నాం. ఇదొక అద్భుతమైన కథ. దీన్ని అత్యంత సహజంగా మీ ముందుకు తీసుకురావడానికి మా వంతు కృషి చేస్తున్నాం'' అని పేర్కొన్నారు. ఇక, నితేశ్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ఎంతోమంది ప్రముఖ నటీనటులు భాగమయ్యారు. రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడిగా సన్నీదేవోల్, లక్ష్మణుడిగా రవి దూబె తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇక, 'రామాయణం పార్ట్ 1' ఈ ఏడాది దీపావళికి విడుదల కానుండగా.. రెండో భాగం 2027 దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది.

## కామన్వెల్త్ వేడుకల్లో రష్మిక

తెలంగాణ కోడలు రష్మిక మందన్న అరుదైన ఘనతను సొంతం చేసుకోనుంది. 2026 కామెన్వెల్త్ గేమ్స్ స్కాట్‌లాండ్‌లోని గ్లాస్గో వేదికగా జూలై 23 మొదలయ్యాయి.. ఆగస్ట్ 2న జరుగనున్న ముగింపు ఉత్సవాల్లో రష్మిక మందన్న పాల్గొనబోతుంది. నేషనల్ క్రష్‌తో పాటు సీనియర్ సింగర్ శంకర్ మహదేవన్ కూడా అటెండ్ కాబోతున్నారు. ఈ విషయాన్ని ఒలింపిక్ కమిటీ అఫీషియల్‌గా ప్రకటించింది. కామన్వెల్త్ ముగింపు ఉత్సవాల్లో పాల్గొననున్న తొలి టాలీవుడ్ హీరోయిన్‌గా రష్మిక రికార్డ్ క్రియేట్ చేయబోతుంది.

**స్పెషల్ పర్ఫార్మెన్స్....**

కామన్వెల్త్ గేమ్స్ ముగింపు ఉత్సవాల్లో రష్మిక మందన్న స్పెషల్ డ్యాన్స్ పర్ఫార్మెన్స్ ఉండబోతున్నట్లు సమాచారం. శంకర్ మహదేవన్, రష్మిక మందన్న నేతృత్వంలోనే భారతీయ కళాకారులు పలు ప్రత్యేక ప్రదర్శనలు ఇవ్వబోతున్నట్లు తెలిసింది.





## సిటీలో ప్రియాంక

వారణాసి మూవీతో దాదాపు ఎనిమిదేళ్ల లాంగ్ గ్యాప్ తర్వాత ఇండియన్ సిల్వర్ స్క్రీన్‌పై కనిపించబోతుంది గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా. ఈ సినిమాలో మందాకిని అనే పాత్రలో కనిపించబోతుంది. ప్రస్తుతం వారణాసి షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది. ఆర్ఎఫ్‌సీలో వేసిన ఓ పీరియాడికల్ సెట్‌లో మహేష్‌బాబుతో పాటు ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నాడు డైరెక్టర్ రాజమౌళి. ఈ సినిమా షూటింగ్ కోసం ప్రియాంక చోప్రా ఆదివారం హైదరాబాద్‌కు వచ్చింది. ప్రతిసారి ఒంటరిగానే ఇండియాకు వచ్చిన ఈ బ్యూటీ ఈ సారి మాత్రం భర్త, కూతురితో కలిసి భాగ్యనగరంలో అడుగుపెట్టడం అభిమానులను ఆకట్టుకుంటోంది.

Cinema



## శ్రీలీల, సాయిపల్లవి మూవీ అప్పుడే

దక్షిణాది టాప్ హీరోయిన్లు సాయిపల్లవి, శ్రీలీల కలిసి ఫస్ట్ టైమ్ ఓ సినిమా చేయబోతున్నారు. ఓం ఛాప్టర్ వన్ పేరుతో రూపొందుతోన్న ఈ మూవీలో ధనుష్ హీరోగా నటించాడు. దాదాపు 400 కోట్ల బడ్జెట్‌తో పీరియాడికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోన్న ఓం సినిమాలో మలయాళ అగ్ర నటుడు మమ్ముట్టి ఓ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఈ పాన్ ఇండియన్ మూవీ రిలీజ్ డేట్‌ను మేకర్స్ ఆదివారం వెల్లడించారు. ఆక్టోబర్ 16న థియేటర్లలోకి రానున్నట్లు ప్రకటించారు. తమిళంతో పాటు తెలుగు, మలయాళ భాషల్లో విడుదల కాబోతుంది.ఓం సినిమాకు రెండు రోజుల ముందు అక్టోబర్ 14న రజనీకాంత్ జైలర్ 2 మూవీ రిలీజ్ అవుతోంది.మాజీ మామ అల్లుళ్ల మధ్య బాక్సాఫీస్ పోరు కోలీవుడ్ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. గతంలో 2020 సంక్రాంతి టైమ్‌లో ధనుష్ పటాస్, రజనీకాంత్ దర్బార్ సినిమాలు ఒకే వారంలో రిలీజయ్యాయి. ఈ రెండు సినిమాలు డిజాస్టర్లుగా నిలిచాయి.



## గబ్బర్‌సింగ్ నటుడికి ఆర్థిక సాయం

పవన్ కల్యాణ్ గబ్బర్‌సింగ్ మూవీతో ఫేమస్ అయిన నటుడు రమేష్ ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌కు గురయ్యారు. గత కొద్ది రోజులుగా హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. రమేష్ కుటుంబానికి మెగాస్టార్ చిరంజీవి అండగా నిలిచారు. చికిత్సకు అవసరమైన ఆర్థిక సాయాన్ని అందజేశారు. మూడు లక్షల రూపాయల చెక్‌ను రమేష్ కుటుంబసభ్యులకు అందించారు. చిరంజీవి సోదరుడు నాగబాబు మరో రెండు లక్షలు సాయాన్ని అందించారు.

## రామ్‌చరణ్‌కు సర్జరీ

- ఆర్‌సీ 17 షూటింగ్ ఆలస్యం?



పెద్ది మూవీ షూటింగ్‌లో గాయపడ్డ మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్‌కు సర్జరీ జరుగనుంది. ఈ సర్జరీ కోసం రామ్‌చరణ్‌తో కలిసి మెగా ఫ్యామిలీ ఆదివారం కోయంబత్తూరు బయలుదేరారు. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందిన పెద్ది మూవీలో రామ్‌చరణ్ రెజ్లర్‌గా కనిపించారు.



## ఆత్మకథ రాయనున్న సూపర్‌స్టార్.. సినిమాగా కూడా రానుందా?

సూపర్‌స్టార్ రజనీకాంత్ అభిమానులకు ఓ శుభవార్త. ఆయన తన జీవిత ప్రయాణాన్ని ఆత్మకథ రూపంలో అభిమానులతో పంచుకోనున్నారని నెట్టింట వార్తలు తెగ చక్కర్లు కొడుతున్నాయి. దీనిపై ఆయన బృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాకపోయినా, రజనీకాంత్ కొంతకాలంగా ఈ పుస్తకం రాసే పనిలో ఉన్నట్లు సమాచారం. ఆయన వ్యక్తిగత అనుభవాలు, వృత్తిపరమైన విజయాలు, అగ్రస్థానానికి చేరుకునేందుకు ఎదుర్కొన్న సవాళ్లు తదితర వివరాలన్నీ ఇందులో ఉండనున్నట్లు తెలుస్తోంది. కేవలం పుస్తకమే కాకుండా, ఈ ఆత్మకథను సినిమాగా (బయోపిక్) కూడా తీసుకురావాలని ఆయన భావిస్తున్నారట. ఈ ఆలోచనపై తనకు అత్యంత సన్నిహితులైన వారితో చర్చలు జరిపినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే, పుస్తకం లేదా సినిమాపై ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. ఇక, రజనీకాంత్ వరుస చిత్రాలతో బిజీగా ఉన్నారు. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'జైలర్ 2' చిత్రంలో ఆయన నటిస్తున్నారు. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా అక్టోబర్ 15న విడుదల కానుంది. ప్రస్తుతం 'ధర్మన్' మూవీ షూటింగ్‌లో ఆయన పాల్గొంటున్నారు.

## 'శ్రీనివాస మంగాపురం'.. ఆల్ ది బెస్ట్ చెప్పిన మహేశ్ బాబు



అగ్ర నటుడు మహేశ్‌బాబు 'శ్రీనివాస మంగాపురం' చిత్రబృందానికి ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. చాలా సంతోషంగా ఉందంటూ ఒక వీడియో పోస్ట్ చేశారు. ''చాలా ఆనందంగా ఉంది. జయకృష్ణ హీరోగా నటిస్తున్న ఈ సినిమా కోసం మా కుటుంబమంతా ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఈ మూవీ ట్రైలర్, పాటలు బాగున్నాయి. అజయ్ భూపతికి ఈ క్రెడిట్ దక్కాలి. నటీనటులను ఆయన అంత బాగా చూపించారు. ఈ చిత్రానికి జీవీ ప్రకాశ్‌కుమార్ చక్కటి సంగీతాన్ని అందించారు. అందులో నాకు 'అలెల్లే అలెల్లే' పాట బాగా నచ్చింది. నేను, అల్లు అర్జున్, రామ్‌చరణ్ మేమంతా వైజయంతి బ్యానర్‌పైనే పరిశ్రమలో అడుగుపెట్టాం. అలాంటి ప్రతిష్టాత్మక సంస్థ ద్వారా జయకృష్ణ వెండితెరకు పరిచయమవుతుండటం సంతోషంగా ఉంది. అభిమానులు జయకృష్ణని, రషాని ప్రోత్సహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మొత్తం చిత్ర బృందానికి ఆల్ ది బెస్ట్ '' అని మహేశ్ వీడియోలో పేర్కొన్నారు.



## మృణాల్ తగ్గేదేలే

మృణాల్ కెరీర్ పరాజయాలతోనే సాగుతోంది. హిట్టు కొట్టి ఐదారేళ్లు దాటిపోయింది. అయినా.. ఈ డిజాస్టర్లతో సంబంధం లేకుండా ప్రస్తుతం మృణాల్ ఒక్కో సినిమాకు ఐదు నుంచి ఏడు కోట్ల మధ్య రెమ్యూనరేషన్ డిమాండ్ చేస్తుందని అంటున్నారు. సీతారామం సినిమాకు ఈ బాలీవుడ్ బ్యూటీ కేవలం 85 లక్షలు మాత్రమే పారితోషికం అందుకుంది. అప్పటి నుంచి విజయాలు లేకపోయినా ప్రతి సినిమాకు తన రెమ్యూనరేషన్‌ను పెంచుతూ వస్తోందని అంటున్నారు. ప్రస్తుతం తెలుగులో అల్లు అర్జున్ రాకాలో ఓ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమా కోసం ఐదు కోట్లు రెమ్యూనరేషన్ స్వీకరించినట్లు వార్తలొస్తున్నాయి. స్క్రీన్ టైమ్ తక్కువే కావడం, అల్లు అర్జున్ లాంటి స్టార్ హీరోతో సినిమా చేసే ఛాన్స్ కావడంతో కోటి నుంచి రెండు కోట్ల వరకు పారితోషికం తగ్గించుకొని ఈ సినిమా ఒప్పుకున్నట్లు చెబుతోన్నారు.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.